18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 28 నవంబర్ 2024 | పేజీలు 11

## పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబరు 28 నుండి డిసెంబరు 6వ తేదీ వరకు వైభవంగా జరుగనున్న వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలకు బుధవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 నుండి రాత్రి 8.30గంటల నడుమ పుణ్యాహవచనం, రక్షాబంధనం, సేనాధిపతి ఉత్సవం, యాగశాలలో అంకురార్పణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జేఈఓ వీరబ్రహ్మం దంపతులు, డెప్యూటీ ఈఓ గోవింద రాజన్, ఏఈవో దేవరాజులు, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# కాలుష్యం 'కాటు'..!



**కంపు కొడుతున్న కొండూరు చెరువు**
**పట్టించుకోని అధికారులు**
**ఆక్రమణకు గురవుతున్న జాతీయ రహదారి**

తడ, మేజర్‌న్యూస్: ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో ప్రకృతికి, పశు పక్షాదులకు జీవనాధారంగా ఉన్న కొండూరు అక్కంపేట చెరువు కాలుష్యం కోరల్లో చిక్కి కంపు కొడుతున్నాయి. కొండూరు అక్కంపేట గ్రామాల మధ్యలో ఉన్న చెరువు కాలుష్య కోరల్లో చిక్కుకుని అల్లాడుతున్నాయి. చుట్టుపక్కల పరిశ్రమల నుంచి విడుదలవుతున్న కాలుష్యం, దుమ్ము ధూళి వలన తాగేనీరు నుంచి తినే తిండి, ఇళ్లు, పొలాలు, ఆఖరికి మనుషులు వేసుకున్న దుస్తులతో సహా అన్నీ నల్లగా మారుతున్నాయి. ఈ కాలుష్య ప్రభావంతో అనారోగ్యం బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యని పరిష్కరించాలని అధికారులకు ఎన్నోసార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. మండల పరిధిలోని కొండూరు అక్కంపేట గ్రామాల మధ్యలో ఉన్న చెరువు కాలుష్యానికి గురవుతుంది. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో రోజురోజుకు చెరువులో ప్లాస్టిక్ కాగితాలు చెత్త పేరుకు పోతుంది. దీంతో చెరువు ఉనికిని కోల్పోయే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. మాంబట్టు సెజ్‌లో ఉండే కంపెనీల నుండి చెత్తను తీసుకుని వచ్చి చెరువులో వేస్తున్నారని దానివల్ల చెరువు కాలుష్యం కోరల్లో చిక్కుకుని రోజు రోజుకీ దుర్గంధమైన వాసన వెదజల్లుతుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు మేలుకొని ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కొండూరు పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

**ఆక్రమణకు గురవుతున్న జాతీయ రహదారి**

ఆ ప్రాంతంలోని కొంతమంది వ్యక్తులు రోడ్డును, చెరువును ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. నిత్యం జాతీయరహదారిపై సూళ్లూరుపేట నుండి తడకు ప్రభుత్వ అధికారులు ప్రయాణాలు సాగిస్తున్న ఈ ఆక్రమణ వారి కంటికి కనబడకుండా పోవడం ఆశ్చర్యకరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. జాతీయరహదారి పక్కన ఆక్రమణకు గురవుతున్న నేషనల్ హైవే సిబ్బంది కానీ, టోల్ ప్లాజా సిబ్బంది కానీ పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. టోల్‌ప్లాజా సిబ్బంది ప్రతిరోజూ మొబైల్ వ్యాన్‌లో తిరుగుతున్నప్పటికీ ఇటువంటివి ఆక్రమణలను పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఈ కబ్జాదారుల నుండి చెరువు కాలుష్యానికి గురికాకుండా తగు చర్యలు చేపట్టాలని కొండూరు పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

## బదిలీ అయినా బాధ్యతలు అప్పగించని
# పంచాయతీ కార్యదర్శి

**కార్యాలయం చుట్టూ ప్రజలు ప్రదక్షణలు**

**ఆడిటింగ్ పేరుతో అడ్డగింత**
**ఒకటిన్నర నెలగా ఆడిటింగ్ ఏంటని ప్రజల ప్రశ్నలు**
**బాధ్యతలు అప్పగించకపోవడంలో ఆంతర్యమేమిటి...?**



**సాధారణ బదిలీలు భాగంగా జి.పాలెం పంచాయతీ సెక్రటరీగా వచ్చిన అధికారికి నేటికీ పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించకుండా ఆడిటింగ్ పేరుతో అడ్డుకుంటున్న వైనం రేణిగుంట మండలం జి.పాలెం పంచాయితీలో చోటు చేసుకుంది. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన పూర్వ పంచాయతీ కార్యదర్శి వ్యవహారంపై స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.**

రేణిగుంట, మేజర్‌న్యూస్: పంచాయతీ ప్రజల ప్రదక్షిణలు.... బదిలీల అనంతరం ఈ పంచాయతీలో సుమారుగా పదుల సంఖ్యలో బాధితులు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అష్ట కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో నివసించే మేము కూలి పనులకు వెళితే గాని గడవని జీవితాలు అవి. పంచాయతీలో పనులకు సంబంధించి ఇలా పలుమార్లు ఎలాతిరుగుతామని కార్యాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పంచాయతీ కార్యదర్శుల సాధారణ బదిలీలు పారదర్శకంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా రేణిగుంట మండలం జి.పాలెం పంచాయతీలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి ఇదే మండలంలో మరో పంచాయతీకి బదిలీపై వెళ్లారు. ఈ అధికారి స్థానంలో గత నెల 7వ తేదీన ఇక్కడ బదిలీపై వచ్చిన అధికారి ఇక్కడ నామ మాత్రపు బాధ్యతలు

మిగతా 2లో

## పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యాన్ని సహించను

- ప్రజల నుండి ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవు
- నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్

చిత్తూర్ బ్యూరో, మేజర్‌న్యూస్: చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య విభాగానికి సంబంధించి సిబ్బంది వారి పనులలో నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తే ఎలాంటి పరిస్థితులలో సహించే ప్రసక్తే ఉండదని చిత్తూరు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్ పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని 31, 32 డివిజన్లో ఆయన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. 32వ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికులు చేపడుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్, నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహప్రసాద్ ఆదేశాల మేరకు చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లో పారిశుద్ధ్య పనులను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు గైకొనడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య విభాగ సిబ్బందితో పాటు కార్మికులు తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని వారివారి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించన్నారు. అదేవిధంగా నగర ప్రజల నుండి పారిశుద్ధ్య పనుల లోపంపై ఫిర్యాదులు అందితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ఈ విభాగానికి సంబంధించిన శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, ఇన్‌చార్జ్‌లు విధిగా తమకు కేటాయించిన డివిజన్లో పారిశుద్ధ్య పనులపై దృష్టి కేంద్రీకరించి నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. తాను కూడా ప్రతిరోజు ఉదయం నుండి ఎప్పటికప్పుడు ఈ పనులను పర్యవేక్షిస్తూ ఉంటానన్నారు. తాను ఎప్పుడు ఏ డివిజన్లో తనిఖీలు నిర్వహిస్తాననే ముందస్తు సమాచారం ఉండదని ఏ సమయంలోనైనా తనిఖీలు నిర్వహిస్తానన్నారు. 32వ డివిజన్

మిగతా 2లో



## కాణిపాకంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

ఐరాల, మేజర్‌న్యూస్: కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానంలో బుధవారం వేకువజాము నుంచే భక్తుల రద్దీ పెరిగింది. స్వామివారి సందర్శనార్థం క్యూలైన్లలో భక్తులు బారులు తీరినారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో ఎప్పటికి అప్పుడు పర్యవేక్షించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. దీంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈమేరకు ఆలయ అధికార్లు, ఆలయ సిబ్బంది తన వంతు సేవలు అందించారు.



## సీఎం చంద్రబాబుకు హరిప్రసాద్ స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** నారా రామూర్తి నాయుడు కర్మ క్రియలలో పాల్గొనేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రికి జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికారు. బుధవారం రాత్రి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న సీఎంను పసుపులేటి హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం చంద్రబాబు హరి ప్రసాద్ ఎలా ఉన్నావని ఆప్యాయంగా పలకరించారు. పసుపులేటి హరి ప్రసాద్ నమస్కరించి బాగున్నాను సార్ అని సమాధానం ఇచ్చారు. నేనున్నానని భుజం తట్టి పసుపులేటి హరిప్రసాద్‌కు భరోసాని ఇచ్చారు. అనంతరం సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా నారావారిపల్లికి చేరుకున్నారు.



## మఠాలపై చర్యలు తీసుకున్నందుకు టీటీడీకి కృతజ్ఞతలు

**తట్టలపై కూడా నిఘా పెట్టండి... వర్మకు కర్మ మొదలైంది**

**జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** మఠాలపై చర్యలు తీసుకున్నందుకు టీటీడీ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ అన్నారు. అదేవిధంగా తట్టలపై కూడా నిఘా పెట్టాలంటూ కోరారు. బుధవారం స్థానిక ప్రెస్క్లబ్లో మీడియా ముందు జనసేన నాయకులతో కలిసి కిరణ్ మాట్లాడుతూ మొదట టిటిడి కొత్త పాలక మండలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తిరుమలలో గత ఐదేళ్లుగా తట్టల వ్యాపారం చేస్తున్న వైసిపి వారే నేటికీ కొనసాగుతున్నారంటు స్పష్టం చేశారు. న్యాయ పరంగా వీరిపై చర్యలు తీసుకోవాలని,అలాగే కొండపై పెళ్లిళ్ల పేరుతో మఠాలలో జరుగుతున్న దోపిడీని,భక్తులను దోచుకుంటున్న వైనంపై టీటీడీ కొత్త పాలకమండలి చర్యలు తీసుకోవాలని కోరారు. జనసేనపార్టీపై గతంలో లేనిపోని ఆరోపణలు చేసిన ఆర్జీవిపై విరుచుకుపడ్డారు. జగన్ ప్యాలెస్‌లో ఉన్నాడని తాము చెప్పడాన్ని తెలుసుకొని బెంగుళూరు ప్యాలెస్‌కి కూడా పారిపోవడానికి వర్మ ప్లాన్ చేస్తాడన్నారు. గతంలో వైసిపి వారే నిర్మాతలుగా లక్ష్మీ ఎన్టీఆర్ తదితర కూటమినేతల చిత్రాలను తీసి ఆర్జీవి ఫేమస్ అవ్వాలనుకున్నాడు.కానీ నేడు కటకటాల పాలవుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎవ్వరికీ భయపడనన్న ఆర్జీవి నేడు అరెస్టు పర్వంలో టన్నులు కొద్ది భయపడుతున్నాడన్నడని ఎద్దేవా చేశారు. సమావేశంలో జనసేన రాష్ట్ర నాయకురాలు ఆకేపాటి సుభాషిణి, హరి, రాజేంద్ర, సిద్దు, భాను, లోకేష్, పార్థు తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తి నీటి , ఖాళీ స్థలపన్ను వసూలు చేయుట

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఈనెల 26వ తేదీ నుండి ఆస్తి నీటి ఖాళీ స్థల పన్నులను వసూలు చేయుటకు పురపాలక సంఘ సిబ్బంది వార్డుల్లో సచివాలయ సిబ్బందితో కలసి మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి పర్యవేక్షించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆధార్ సెంటర్లను పర్యవేక్షణలో భాగంగా సచివాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ సెంటర్ ను పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఇంటింటి జియో టాకింగ్ సర్వేను ఎన్‌పిసిఐ సర్వేలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు సలహాలనుఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, రెవిన్యూ అధికారి, మున్సిపల్ ఇన్స్పెక్టర్, సచివాలయ సిబ్బంది, పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 32వ శ్రీ ధర్మశాస్త్ర(అయ్యప్ప) స్వామి అభిషేక ఆరాధన మహోత్సవం

**లినాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మండల పరిధిలోని పుదూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ దాక్షాయణి దేవి మాత సమేత హనుమధీశ్వరస్వామి ఆలయంలో 33వ ధర్మశాస్త్ర (అయ్యప్ప) స్వామి అభిషేక ఆరాధన మహోత్సవములను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. 18 మెట్లపై అయ్యప్ప స్వామి, వినాయకస్వామి, సుబ్రమణ్య స్వామిలను విశేష పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ పూజా కార్యక్రమాలలో అయ్యప్పస్వామి భక్తులు భజన కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కె విజయభాస్కర్, భగవాన్ అయ్యప్పస్వామి భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.



## వరసిద్ధుని గోసంరక్షణ ట్రస్టుకు 3వేలు డాలర్లు విరాళం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి గోసంరక్షణ ట్రస్టుకి కొల్లా అజయ్ కుమార్ ప్రవాస భారతీయులు 3000 డాలర్లు చెక్కు రూపంలో బుధవారం అందజేశారు. స్వామి వారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్‌కి 3000 అమెరికన్ డాలర్లు (చెక్కు) విరాళం, సుమారు ఇండియన్ రూపాయలు 2,50,000 రూపాయలు, దాత కొల్లా అజయ్ కుమార్ గారు, ప్రవాస భారతీయులు యూఎస్ ఏ వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రాలను అందజేసిన సూపరెంట్ కోదండపాణి, అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ విగ్నేష్, తదితరులు ఉన్నారు.

## బదిలీ అయినా బాధ్యతలు అప్పగించని పంచాయతీ కార్యదర్శి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహిస్తున్నారు. పంచాయతీలో పరిపాలనకు సంబంధించిన వ్యవహారంపై బాధ్యతలు అప్పగించకుండా తీవ్ర జాప్యం జరుగుతుందని సమాచారం. ఈ పంచాయతీలో బదిలీపై వెళ్లి సుమారు ఒకటిన్నర నెల కావస్తున్నప్పటికీ నేటికి బాధ్యతలు అప్పగించకపోవడంపై పంచాయతీ వ్యాప్తంగా పలు విమర్శలకు తావిస్తోంది. వాస్తవానికి బదిలీపై వెళ్లే అధికారి ఆ స్థానంలో వచ్చే అధికారికి పూర్తిస్థాయిలో సకాలంలో బాధ్యతలు అప్పగించాల్సి ఉంది. ఇలా సుమారు ఒకటిన్నర నెల పాటు జాప్యం చేయటంలో అంతర్యం ఏమిటి అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ అధికారి వ్యవహార తీరుతో పంచాయతీలో పలు అభివృద్ధి పనులు కుంటుపడుతోంది కూటమినేతలు తలలు పెట్టుకుంటున్నారు. దీనివలన పంచాయతీలో చేయవలసిన పనులు తెలియక నూతన పంచాయతీ కార్యదర్శి తీవ్ర స్థాయిలో ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని సహచర సిబ్బంది అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. వ్యవహారంలో ఇక పంచాయతీకి వచ్చే అర్జీదారులు చెప్పనక్కర్లేదు అంటు విమర్శలు.

**నూతన కార్యదర్శి వివరణ....** బాధ్యతలు అప్పగించుకపోవడంకు సంబంధించి వ్యవహారంపై నూతన జీపాలెం పంచాయతీ కార్యదర్శని వివరణ కోరగా తాను గత నెల ఏడో తేదీన బాధ్యతలు స్వీకరించానని




గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన అధికారి నేటికీ ఇక్కడ పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించలేదని సూర్యప్రతినిధిని తెలిపారు. కానీ ఇక్కడ నా వంతుగా ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరిస్తున్నానూ పూర్వ అధికారి బాధ్యతలు పూర్తిస్థాయిలో అందించినప్పుడు అర్జిదారులకు పరిపాలనకు సంబంధించిన పనులు త్వరితగతిన చేస్తానని తెలిపారు. ఈ ఘటనపై రేణిగుంట ఎంపీడీవో విష్ణు చిరంజీవిని వివరణ కోరగా బాధ్యతలు అప్పగించకపోవడంపై సమాచారం నా దృష్టికి వచ్చింది. దీనిపై పూర్తి సమాచారం తెలుసుకొని సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

## పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యాన్ని సహించను

(మొదటిపేజీ తరువాయి)

పరిధిలో మురికి కాలువల్లో అవసరమైన మేరకు తరచు పేరుకుపోయిన మట్టిని తొలగించాలని అదేవిధంగా చెత్త సేకరణలో తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ప్రజలు ఇచ్చే విధంగా వారిని ప్రోత్సహించాలని సూచించారు. కాళీ ప్రదేశాలలో పిచ్చి మొక్కలు పెరగకుండా సంబంధిత స్థలానికి సంబంధించిన యాజమానులకు తెలియజేసి వారి ద్వారా వారి ప్రదేశాన్ని శుభ్రపరిచే విధంగా చూడాలన్నారు. అలాగే దోమలు అధికంగా ఉన్న ప్రాంతాలలో దోమలను నివారించేందుకు దోమ మందులను పిచికారి చేయించాలన్నారు. వీధి కుక్కల వీర విహార నివారణకు సంబంధించి త్వరలో చిత్తూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి వాటికి ట్యూబెక్మీ, వేసక్టమీ ఆపరేషన్లను చేయించడం జరుగుతుందన్నారు. వీటితోపాటు పశువులను పెంచుకునే యాజమానులు ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా పశువులను రోడ్లపైకి వదిలివేయడం జరుగుతోందని వాటిని అరికట్టేందుకు ఆ పశువులను బంధించి పశు కేంద్రాలకు తరలించి వారి యాజమానులకు అపరాధ రుసుములు విధించడం జరుగుతుందని తెలిపారు. అలాంటివి జరగకుండా ఉండాలంటే పశు యాజమానులు వారి పశువులను ఇండ్ల వద్దే పెంచుకోవాలని తెలిపారు. పశువులు రోడ్లపై సంచ రించడం ద్వారా తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వీటిని అరికట్టేందుకు శాఖా పరమైన చర్యలు తీసుకోవడం తప్పదని డాక్టర్ లోకేష్ తెలిపారు. ఈ హెల్త్ ఆఫీసర్ పర్యటనలో ఆయన వెంట ఇంచార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, 32, 34 సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు మోహన్ కుమార్, దీపలతోపాటు మేస్త్రీలు దేవేంద్ర, సాయికృష్ణాలు పాల్గొన్నారు



రోడ్లపై సంచరిస్తున్న పశువులను పశుకేంద్రానికి తరలిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

## నాటు సారా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** 10లీటర్ల నాటు సారా ద్విచక్ర వాహనంలో ముగ్గురు వ్యక్తులు తరలిస్తుండగా వారిని అరెస్టు చేసిన సంఘటన పుల్లూరు క్రాస్ రోడ్‌లో చోటు చేసుకున్నది. ఎస్సై సుమన్ కథనం మేరకుతయ్యూరు గ్రామానికి చెందిన పృథ్వీరాజ్,శేషాద్రి, రామ్మూర్తిలు ద్విచక్ర వాహనంలో తయ్యూరు గ్రామం నుంచి పుల్లూరు క్రాస్‌రోడ్ వైపు ద్విచక్ర వాహనంలో నాటుసారా తరలిస్తుండగా పోలీసులు అనుమానం వచ్చి తనిఖీ చేయగా వారి వద్ద 10లీటర్ల నాటు సారా, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి ముగ్గురుపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై సుమన్ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ నాటు సారా కాచిన, అమ్మిన, రవాణా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## 29 నుండి ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పో-2024

**కె.వి.చౌదరి వెల్లడి**

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:** రేపటి రోజు 29వ తేదీ నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు మూడు రోజులపాటు విజయవాడలో ఎస్ ఎస్ కన్వెన్షన్ సెంటర్ నందు"ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్" ఆధ్వర్యంలో బిజినెస్ ఎక్స్‌పో 2024 నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ రాయలసీమ జోన్ చైర్మన్ కె.వి చౌదరి వెల్లడించారు.బుధవారం స్థానిక ప్రెస్క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ ఈ బిజినెస్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు.కార్యక్రమంలో చివరి రోజైన ఒకటవ తేదీ జరిగే ముగింపు వేడుకల కార్యక్రమానికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని అన్నారు.ఈ ఎక్స్‌పోలో వివిధ శాఖల ప్రధాన కార్యదర్శిలు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో భాగంగా బిజినెస్‌కు సంబంధించి 150 స్టాళ్లను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఆటోమొబైల్స్, ఆటో కాంపోనెంట్స్,ఫుడ్ ప్రాసెసింగ్,బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, మ్యానుఫ్యాక్చరింగ్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ,ఇన్ఫ్రా, పోర్టులు, లాజిస్టిక్స్, ఉమెన్ ఎంపవర్మెంట్,రియల్ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్,రెనవబుల్ ఎనర్జీ తదితర రంగాల నుండి వచ్చిన నిష్ణాతులు వాటి గురించి సెమినార్ నిర్వహిస్తారన్నారు. రాయలసీమ జోన్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వ్యాపారస్తులు అలాగే పారిశ్రామికవేత్తలు ఈ బిజినెస్ ఎక్స్‌పోలో పాల్గొని మీ వద్ద ఉన్నటువంటి ప్రోడక్టను ప్రదర్శించాలని కోరారు.



అదేవిధంగా ఏవైనా ఇబ్బందులు ఉంటే అక్కడ తెలపవచ్చని,వాటిని ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తుందని అన్నారు.ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ నందు రాష్ట్రవ్యాప్తంగా 25 వేల మంది సభ్యులు,78 అసోసియేషన్ల అఫిలియేటెడ్ సభ్యులు ఉన్నారని తెలిపారు.ఈ ప్రాంతంలో మొట్టమొదటిసారిగా బిజినెస్ ఎక్స్ పో ప్రముఖ కంపెనీలు మరియు ఎంఎస్ఎంఈ ల నుండి ప్రత్యేకమైన స్టాల్స్, సెక్టోరల్ సెమినార్లు, ఆకర్షణీయమైన కార్యకలాపాలు, మూడు రోజులు పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కావున రాష్ట్రంలోని వ్యాపారస్తులు పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మధుసూదన్ రావు, రాజేంద్రన్ పాల్గొన్నారు.

## హౌస్ హెూల్డ్ సర్వే వేగవంతం చేయండి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలంలోని అన్ని పంచాయతీ పరిధిలో హౌస్ హెూల్డ్ సర్వేను, ఎన్‌పిసిఐ సర్వేను వేగవంతం చేయాలని డివిజనల్ డెవలప్మెంట్ అధికారి జీవి.నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం తిరుపతిరూరల్ మండలం తిరుచానూరు, మల్లంగుంట పంచాయతీలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామచంద్ర, పంచాయతీ అధికారులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.



## 8న జాతీయ ఉపకార వేతనంపై విద్యార్థులకు పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 2024-25 సంవత్సరానికి జాతీయ ఉపకార వేతనం 2కు సంబంధించిన పరీక్షను డిసెంబర్ 8 తేదీ ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిరసిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ తెలిపారు. ఈ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు హాల్‌టికెట్లు ప్రభుత్వ పరీక్షల సంచాలకుల వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. కావున సంబంధిత ఉపాధ్యాయులు పాఠశాల యు- డిఐఎస్ఈ కోడ్ వినియోగించుకొని తమ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసి విద్యార్థులకు అందజేయాలన్నారు.

## ఎంజీ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత హెూమియో వైద్యం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట టిడిపి నాయకులు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఎంజీ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత హెూమియో వైద్యం కార్యక్రమం చేపట్టారు. బుధవారం జరిగిన ఈకార్యక్రమంలో కేంద్రీయ హెూమియో వైద్య పరిశోధన మండలి నేతృత్వంలో డాక్టర్ రవి చంద్రారెడ్డి బృందం ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుండి చేపట్టిన ఈ కార్యక్రమంలో రోగులు ఉచిత వైద్యం చేయించుకున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం రోగులకు కచ్చితంగా మందులు పంపిణీ చేశామని డాక్టర్ హారిక రెడ్డి, అవంతిక పాల్గొన్నారు. డాక్టర్ రవి చంద్ర రెడ్డి మాట్లాడుతూ ముక్యంగా ఈ రోజు వచ్చిన రోగులు బిపి షుగర్ థైరాయిడ్ వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు వారికి ఈ హెూమియో మందులు ఖచ్చితంగా నయమవుతాయని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమం ఇక్కడ దిగ్విజయంగా చేపట్టినందుకు మా తరపున ఎంజీ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



## మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంపై అవగాహన

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలోని స్త్రీ శక్తి భవనంలో బుధవారం ఎంఈఓ నసీం అలి ఆధ్వర్యంలో పేరెంట్స్ టీచర్స్ సమావేశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వాకాడు తహశీల్దార్ రామయ్య, ఎంపీడీవో అన్నపూర్ణ రావు, మండల ప్రధానోపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ నసీం అలీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న డిసెంబర్ 7న జరిగే పేరెంట్స్ సమావేశం గురించి వివరించారు. మండలంలోని ఆయా పాఠశాలలో పాఠశాల చైర్మన్లు తోపాటు, ప్రజా ప్రతినిధులు పాల్గొని దిగ్విజయంగా చేయాలని ఎంఈఓ నసీం అలీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రామయ్య ఎంపీడీవో అన్నపూర్ణ రావు పేరెంట్స్ సమావేశమై మాట్లాడారు. ఈ సమావేశంలో వాకాడు ప్రభుత్వ ఎస్ఏఎల్సి ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ప్రిన్సిపాల్ రామానుజ చారి, వెంకయ్య, అమీర్ భాష, నాగమణి పాల్గొన్నారు.



## అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరైన వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఇప్పటివరకు శాసనసభలో జరిగిన రెండు సమావేశాలకు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడాన్ని తప్పుపడుతూ జగన్మోహన్ రెడ్డి,అలాగే మిగిలిన పదిమంది వెంటనే వారి ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ కాలంలో వైసీపీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికార దుర్వినియోగం చేశారని విమర్శించారు. 150 కోట్ల విలువ చేసే ఫర్నిచర్లు ఉందని, వెంటనే దాన్ని ప్రభుత్వానికి అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆస్తులను, ప్రజల హక్కులను కాల రాశారని విమర్శించారు.ఎవరైనా శాసనసభ్యుడు శాసన సభ సమావేశాలకు గైహజరైతే వారిని ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించే విధంగా చట్టబద్ధం చేయాల్సిన అవసరం ఉందని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సూచించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికే కాదు అవినీతిపై కోరడా జులిపించడానికి అధికారులకు స్వేచ్చనీయాలన్నారు. ఈ సమావేశంలో జగన్నాథం, తులసిరాం, అశోక్, విక్కీలు పాల్గొన్నారు.




## తుఫాన్ నేపథ్యంలో సహాయ చర్యలకు కంట్రోల్ రూంకు ఫోన్ చెయ్యండి

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తుఫాన్ వలన వర్షాలు కురవ నుండడంతో ప్రజలకు సహాయ చర్యలు అందించేందుకు వీలుగా నగరపాలక సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంట్రోల్ రూంలో 24గంటలు నగరపాలక సంస్థ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తుఫాను వలన ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూం నంబర్ 0877 2256766 ను సంప్రదించాలని అన్నారు. రెండు రోజుల పాటు వర్షాలు ఎక్కువగా కురవ నున్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎటువంటి సహాయక చర్యలకైనా కంట్రోల్ రూంను సంప్రదించాలని ప్రజలను కోరారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు.



## విజయపురం ఐటిఐ విద్యార్థులకు నైపుణ్యతపై శిక్షణ

**పుత్తూరు, మేజర్‌న్యూస్:**

విజయపురం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ విద్యార్థులకు నైపుణ్యత అంశాలపై రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డి.వెంకమరాజు బుధవారం అవగాహన కల్పించారు. విద్యార్థులు విద్యతోపాటు వివిధ అంశాల పట్ల నైపుణ్యత కలిగి ఉండాలని తెలిపారు. పారిశ్రామిక రంగంలో నైపుణ్యత కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉన్నాయని దీనిని విద్యార్థులు గమనించాలన్నారు. మారుతున్న కాలానికి కనుగుణంగా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకొని వివిధ రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.




## విద్యుదా ఘాతంతో రైతు మృతి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** భూమాతను నమ్ముకున్న ఓ రైతు తన పొలాన్ని దుక్కి దున్ని పంట వేసుకుని వచ్చిన ఫలితంతో కుటుంబాన్ని పోషిద్దాం అనుకున్న సమయంలో ఆ రైతుని మృత్యువు కాటేసిన ఘటన మండలంలోని పెన్నేపల్లి గ్రామ పొలాల్లో చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు సమాచారం అందుకున్న ఎస్సై కె.నాగరాజు ఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరశీలించారు. ఎస్సై కె.నాగరాజు తెలిపిన వివరాలు మేరకు మండలంలోని పెన్నేపల్లి గ్రామానికి చెందిన ఇలక రమణయ్య (55) తన పొలంలో ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న సమయంలో పొలంలో ఏర్పాటు చేసి ఉన్న మోటార్ వైర్‌లు ట్రాక్టర్ సైలెన్సర్‌కు తగలడంతో విద్యుత్ షాక్‌తో దుక్కి దున్నుతున్న ఇలక రమణయ్య ట్రాక్టర్‌పై నుంచి కింద పడి మృతి చెందారు.పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కె.నాగరాజు తెలిపారు. మృతుడుకి ముగ్గురు పిల్లలు కలరు.



## రేపు అంతర్జాతీయ ప్రతినిధి బృందం కుప్పం రాక

**రైతు సాధికార సంస్థ ముఖ్యకార్య నిర్వహణాధికారి బి.రామారావు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతు సాధికార సంస్థ ద్వారా అమలుచేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించేందుకు అంతర్జాతీయ ప్రతినిధిబృందం ఈనెల 29వ తేదీ చిత్తూరు జిల్లాలోని కుప్పం నియోజకవర్గంలో పర్యటించనుందని రైతుసాధికార సంస్థ ముఖ్యకార్య నిర్వహణాధి కారి బి.రామారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఆగ్రోఎకాలజీలో జరుగుతున్న నూతన పరిజ్ఞానాన్ని పరిశీలించే క్రమంలో భాగంగా పర్యటిస్తు న్న ఈ బృందంలో 20దేశాలకు చెందిన 27మంది ప్రతినిధులతో పాటు 9మంది భారతీయ ప్రతినిధులు కూడా ఉంటారని, ఆగ్రో ఎకాలజీ అభ్యాసకులు, పరిశోధకులు, రైతు ప్రతినిధులు, వ్యవసాయ నిపుణులు ఈ పర్యటనలో పాల్గొంటారని, ఈ బృందం కుప్పం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లోని ప్రకృతి వ్యవసాయ మోడళ్లను, పొలాలను సందర్శించి ప్రకృతి వ్యవసాయ కార్యక్రమ అమలు విధానం గురించి తెలుసుకొంటారని, రైతులతో ముచ్చటించి వారి అనుభవాలను తెలుసుకొని రాష్ట్రంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను రసాయన ఆధారిత వ్యవసాయ పద్ధతులతో పోల్చుతూ ప్రకృతి వ్యవసాయంలో దాగి ఉన్న విజ్ఞానాన్ని అర్థం చేసుకొంటారన్నారు.

## స్త్రీల సమస్యలపై పరిశోధన కొనసాగించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్త్రీల సమస్యలపై విద్యార్థులు పరిశోధనలు కొనసాగించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో పోపూరి వేంకట సుబ్బారావు స్మారక ధర్మనిధి సదస్సు ను తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి అధ్యక్షత సావేరి సెమినార్ హాలులో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రసిద్ధ రచయిత్రి ఓల్గా మాట్లాడుతూ శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంతో 1990 నుండి ఇప్పటి వరకు తనకున్న జ్ఞాపకాలను, తన తండ్రి పోపూరి వేంకట సుబ్బారావుకి విశ్వవిద్యాలయం స్థాపనలో ఆయనకు కలిగిన మధురస్మృతులను పంచుకున్నారు. సదస్సు సంచాలకులు డా. డి.యువశ్రీ మాట్లాడుతూ ఓల్గాను గూర్చి, మూలధనాన్ని ఈ ధర్మనిధి ఉపన్యాసానికి ఏర్పరచిన విషయాన్ని పేర్కొన్నారు. ప్రధానవక్తగా విచ్చేసినప్రసిద్ధ విమర్శకురాలు ఆచార్య కాత్యాయని "స్త్రీల స్వీయచరిత్రలు -సామాజిక వ్యాఖ్యానాలు" అనే అంశం గురించి మాట్లాడుతూ సాహిత్య చరిత్రగాని, స్త్రీల చరిత్రకాని స్త్రీల అనుభవాలు లేకుండా లేవు అందులో ఒక భాగమే స్త్రీల స్వీయ చరిత్రలన్నారు. స్త్రీకి సామాజిక భద్రత ఏ విధంగా ఇవ్వొచ్చు అన్న ప్రధాన విషయాన్ని తీసుకుని కథ రాయాలని అంశంపై నిర్వహించిన కదా పోటీలలో శ్రీపద్మావతి విశ్వవిద్యాలయం విద్యార్థిని జీ.వాణీ మొదటి బహుమతి 5000 నగలు, రెండవ బహుమతి గీతాంజలి, మూడవ బహుమతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థినికే బాలకృష్ణకు 2వేలు రూపాయలుతో పాటు సర్టిఫికేట్‌ను జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.వై.సుభాషిణి, డా.బి.లక్ష్మీ ప్రియ, వివిధ విభాగాల ఆచార్యులు, విద్యార్థినిలు, సాహితీ ప్రియులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.





## సైనిక సంక్షేమ నిధికి సహకారం అందించండి : కలెక్టర్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సైనిక సంక్షేమ నిధికి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ సైనిక సంక్షేమ నిధి స్టంపులను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సైనిక సంక్షేమ నిధికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి కె.వి రాఘవులు, వెల్ఫేర్ ఆర్గనైజర్ వినాయక రెడ్డి, సాయి ప్రకాష్, సురేంద్ర బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ డిసెంబర్ 7వ తేదీన నిర్వహించనున్న త్రివిధ దళాల జెండా ఆవిష్కరణ కార్యక్రమం సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరుగుతుందని ఇందులో భాగంగా సైనిక సంక్షేమ శాఖ కు సంబంధించిన స్టాంపులను ప్రజలు కొనుగోలు చేసి సైనిక సంక్షేమ నిధికి సహకారం అందించవలసిందిగా కోరారు.

## బాలాజీ నగర్ వాసులు సమస్య పరిష్కరించండి

**- ఎమ్మెల్యే ఆరణి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుమల బాలాజీ నగర్ వాసులు ఇళ్ల పెండింగ్ ఇళ్ళ శ్లాబ్ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు బుధవారం ఈఓ శ్యామల రావుతో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. బాలాజీనగర్ వాసులకు తాగునీటి వసతి, వీధి దీపాలు, పారిశుద్ధ నిర్వహణ కల్పించాలని ఈఓకు విజ్ఞప్తి చేశారు. అలాగే తిరుపతి గంగమ్మ ఆలయ అభివృద్ధికి టిటిడి ఇతోధిక ఆర్థిక సాయం అందించాలని కోరారు. గతంలో శ్రీవాణి ట్రస్ట్ నుంచి నిధులు అందించినా ఆ నిధులు సరిపోవడం లేదని ఈఓకు వివరించారు. వచ్చే మే లో జరిగే గంగజాతర నాటికి ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు ఈఓ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఆరణీ మదన్ ఉన్నారు.



## సిఎం చంద్రబాబుకు పలువురు ఎమ్మెల్యేలు ఘన స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం లభించింది. తన తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు కర్మ క్రియల కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా పాల్గొననున్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, డాలర్స్ గ్రూప్ చైర్మన్, టీడీపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దివాకర్ రెడ్డి, ఉమ్మడి జిల్లాకు చెందిన నేతలు ప్రజా ప్రతినిధులు అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన నారావారిపల్లెకి సీఎం కుటుంబ సభ్యులు చేరుకున్నారు.



### సీఎంకు స్వాగతం పలికిన డాలర్స్ దివాకర్ రెడ్డి



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తన సోదరుడు రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలలో పాల్గొనేందుకు బుధవారం ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. సీఎంకు టిడిపి నాయకులు డాలర్స్ దివాకర్ రెడ్డి పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు.

### సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే గాలి

**నగరి, మేజర్‌న్యూస్:** నారావారిపల్లి పర్యటన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తిరుపతి విమానాశ్రయంలో స్వాగతం పలికిన హామీని నెరవేర్చిన ఘనత కూటమిదే.





### ముఖ్యమంత్రిని కలిసిన విప్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** నారావారిపల్లికి విచ్చేసిన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుని రేణిగుంట విమానాశ్రయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన గౌరవ ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వియం థామస్ అభివందనం తెలిపిన ఎమ్మెల్యే థామస్

### స్వాగతం పలికిన బొజ్జల సుధీర్ రెడ్డి

**రేణిగుంట, శ్రీకాలహస్తి మేజర్‌న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నారావారి పల్లెలో సోదరుడు రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలలో కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈయనకు టీటీడీ ఈవో శ్యామల రావు, జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ సివి ఎస్వో శ్రీధర్, అదనపు ఈఓ సి.హెచ్ వెంకయ్య చౌదరి, శ్రీకాళహస్తి, ఎమ్మెల్యేల బొజ్జల సుధీర్ రెడ్డి, కోనేటి ఆదిమూలం, ఆరని శ్రీనివాసులు, భాను ప్రకాష్, ఎంఎల్ఏ థామస్, ఎంఎల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారా లోకేష్ ఉన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయం నుండి నారావారి పల్లెకు రోడ్డు మార్గాన బయలుదేరారు.





## కాణిపాకం ఆలయంలో కొనసాగుతున్న భక్తులు రద్దీ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో బుధవారంవేకు జమానుంచే భక్తులు రద్దీ పెరిగింది.కొనసాగుతుంది.స్వామివారి సందర్శనార్థం క్యూలైన్లలో భక్తులు బారులు తీరినారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో ఎప్పటికి అప్పుడు పర్యవేక్షించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. దీంతో భక్తులు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా స్వామి వారిదర్శనం చేసుకున్నారు. ఈమేరకు ఆలయ అధికార్లు, ఆలయ సిబ్బంది తనవంతు సేవలు అందించారు.

## సిసి రోడ్డుకు ఎమ్మెల్సీ భూమి పూజ

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్ద బంగారునాథం గ్రామం నుంచి బీసీ కాలనీకి నూతన సిసి రోడ్డుకు తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, శాసనమండలి విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం చేతుల మీదుగా పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. రూ 15 లక్షలతో 320 మీటర్ల సిసి రోడ్డుకు భూమి పూజ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారామ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మంత్రి అనగానికి సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రెండు రోజులు పర్యటనకు వచ్చేసిన రాష్ట్ర రెవిన్యూ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి సత్కరించారు. ఈ మేరకు బుధవారం గ్రాండ్ రిడ్జ్ హోటల్లో టిడిపి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు పార్టీ నాయకులు శరత్, గెంజి సుధాకర్ రెడ్డి, కాయం వెంకటరత్నం, విజయ్ ఉన్నారు.



## పోలింగ్‌స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియను జాగ్రత్తగా చేపట్టాలి

**: ఎలక్టోరల్ అబ్జర్వర్ వి. వినయ్ చంద్**

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ : ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణకు – 2025 సంబంధించిన మార్పులు చేర్పులు, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియను జాగ్ర త్తగా చేపట్టాలని సంబందిత అధికారులను ఎలక్టోరల్ అబ్జర్వర్ వి.వినయ్‌చంద్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరే ట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు తిరుపతి, చిత్తూరు కలెక్టర్లు డా.ఎస్. వెంకటేశ్వర్, సుమిత్ కుమార్, తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజతో కలిసి ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా (2025)పై ఈఆర్‌ఓలు, నియోజక వర్గాల ఎఈఆర్‌ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అబ్జర్వర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ –2025 కు సంబంధిం చిన మార్పులు చేర్పుల ప్రక్రియను ప్రణాళిక బద్ధంగా నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని తెలిపారు. ఓటర్ల నుంచి స్వీకరించిన అబ్జెక్షన్స్, డెత్, షిఫ్ట్, ఆబ్సెంట్ సంబంధించిన క్లెయిమ్స్‌ను స్వీకరించి త్వరితగతన పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ విషయంలో ఈఆర్వోలు, ఏఈఆర్‌లు ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. డెత్, షిఫ్ట, ఆబ్సెంట్ వంటి క్లెయిమ్స్ విషయంలో మూడు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో 18-19 ఏళ్ల వయస్సు గల ఓటర్ల పై శ్రద్ధ చూపాలన్నారు. పోలింగ్ స్టేషన్లో రేషన్లైజేషన్ కార్యక్రమమును ప్రాముఖ్యతతో పకడ్బందీగా ఉండేలా ఈ ఆర్‌ఓలు ప్రాముఖ్యతగా తీసుకొని జాగ్రత్తగా దృష్టి సారించాలన్నారు. శిథిల వ్యవస్థలో ఉన్న పోలింగ్టేషన్లో స్థానంలో కొత్త పోలీస్ స్టేషన్ల నిర్మాణాలు ఉండేలా చూసుకోవాలన్నారు. నియోజకవర్గాల వారిగా ఈఆర్‌ఓలు క్లెయిమ్స్, అబ్జెక్షన్స్ లక్ష్యానికి అనుగుణంగా డిసెంబర్ నెల ఆఖరిలోపు పూర్తి చేసేలా చూడాలన్నారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ - 2025 కు సంబంధించిన ప్రతి పనిని ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు చేపట్టాలన్నారు. సమావేశంలో తిరుపతి నెల్లూరు జిల్లాల మునిసిపల్ కమిషనర్లు మౌర్య, సూర్య తేజ, తిరుపతి చిత్తూరు డిఆర్‌ఓలు నరసింహులు మోహన్ కృష్ణ, మూడు జిల్లాల ఈఆర్‌ఓలు, నియోజకవర్గాల ఎఈఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.



# నీవా నదికి కాంక్రీట్ గోడ.. చర్యలకు సీఎం ఆదేశం

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కృషి ఫలితం**
**- నగర పరిధిలో నీవా పరివాహక ప్రాంతాల్లో తీరనున్న ముంపు సమస్య**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు నగర పరిధిలోని నీవా నది పరివాహక ప్రాంత ప్రజలకు గొప్ప ఊరట లభించనుంది. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కృషి ఫలితంగా నీవా నది పునర్జీవ చర్యలకు అడుగులు పడ్డాయి. నగర పరిధిలోని నీవానది పునరుజ్జీవ చర్యల్లో భాగంగా ఆక్రమణలు తొలగించి, వర్షాకాలంలో వరద నీటితో ముంపు సమస్య తలెత్తకుండా నది పొడవునా 6 కిలోమీటర్ల మేర సిమెంట్ కాంక్రీట్ వాల్ నిర్మించాలని కొరుకుతూ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రివర్యులు, జలవనరుల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వినతి పత్రాలు అందించి సమస్య తీవ్రతను, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. నగర పరిధిలో నది ఆక్రమణలకు గురి కావడం, నది అంచులు సక్రమంగా లేకపోవడం కారణంగా ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వరద నీరు నదికి ఇరువైపులా ఉన్న లోతట్టు ప్రాంతాలను ముంచెత్తి అపార ఆస్తి నష్టం జరుగుతోందని, ఈ సమయంలో ఈ ప్రాంతాల ప్రజలను తరలించడం, పునరావస చర్యలు కష్టతరంగా మారిందన్నారు. ఈ పరిస్థితుల్లో నదికి ఇరువైపులా పటిష్టమైన కాంక్రీట్ గోడ నిర్మాణం చేపట్టడం, మురుగునీరు వరదనీటిలో కలవకుండా చేయడం ద్వారా వరద నీటిని సాగునీటి అవసరాలకు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. కాంక్రీట్ వాల్ నిర్మాణం ద్వారా నదిని కాపాడుకోవడంతో పాటు స్థానిక ప్రజలు దశాబ్దాలుగా పడుతున్న ఇబ్బందులను శాశ్వతంగా తొలగించవచ్చని చెప్పారు. ఎమ్మెల్యే వినతిపై సీఎం సానుకూలంగా స్పందించి నీవా నది పునర్జీవ చర్యల్లో భాగంగా సిమెంట్ కాంక్రీట్ వాల్ నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అవసరమైన చర్యలు చేపట్టాలని జలవనరుల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ఈ మేరకు సీఎం కార్యదర్శి ఏవీ రాజమౌళి జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు.



# త్వరలో స్థానికులకు శ్రీవారి దర్శనం : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ప్రతి నెల మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలియజేశారు. స్థానికులకు శ్రీవారి దర్శనం పునరుద్ధరిస్తూ టిటిడి పాలకమండలి తీర్మాణం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం టౌన్‌క్లబ్ కూడలిలో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలకు ఎన్డీఏ కూటమి నేతలు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నేతృత్వంలో పాలభిషేకం నిర్వహించారు. ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరుపున పవన్ కళ్యాణ్ స్థానికులకు శ్రీవారి దర్శనం పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక స్థానికులకు దర్శనం కల్పిస్తూ టిటిడి పాలకమండలి తొలి సమావేశంలోనే నిర్ణయం తీసుకుందని చెప్పారు. నెలలో మొదటి మంగళవారం స్థానికులకు దర్శనం త్వరలోనే అమలులోకి వస్తుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో సొంతానికి నేతలు శ్రీవారి దర్శన టిక్కెట్స్ అమ్ముకుని స్థానికులకు మొండిచెయ్యి చూపారని ఆయన ఆరోపించారు. ప్రజలు అందుకే ఆ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలోకి విసిరేశారని చెప్పారు. స్థానికులకు దర్శన భాగ్యం కల్పించిన సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, టిటిడి బోర్డ్ ఛైర్మన్ బిఆర్ నాయుడు,



సభ్యులకు, టిటిడి అధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, టిటిడి బోర్డ్ మెంబర్ భానుప్రకాష్ రెడ్డి, ఏపీ అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, పులిగోరు మురళీ,శ్రీధర్ వర్మ, ఆర్సీ మునికృష్ణ, బుల్లెట్ రమణ, బిజి కృష్ణ యాదవ్, సూరా సుధాకర్ రెడ్డి, మహేష్ యాదవ్, పాటకం వెంకటేష్, బిజెపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డీ, వరప్రసాద్, కార్పోరేటర్లు సికే రేవతి, కల్పనా యాదవ్, వరికుంట్ల నారాయణ, నరసింహాచ్చారి, సుభాషిణి, జనసేన సీనియర్ నేతలు పొలకల మల్లిఖార్జున్,రాజా రెడ్డి, నైనార్ శ్రీనివాస్, పగడాల మురళీ, హరిశంకర్, సుధాకర్, సుమన్ బాబు, అది, రమేష్, సునీల్ చక్రవర్తి, ఆర్కాట్ కృష్ణప్రసాద్, మునస్వామి, కోదండ, అశోక్, కూరపాటి సురేష్, పోటుకూరు ఆనంద్ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 15 మందికి జరిమానా

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఐపీఎస్., ఆదేశానుసారం తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 15 మంది ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా గౌరవ జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి రూ. 10,000ల చొప్పున మొత్తం 15 మందికి 1,50,000ల జరిమానా విధించారు., తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యత తో విధులు నిర్వర్తించాలని సూచించారు.

# పిచ్చి మొక్కలు, విష సర్పాల మధ్యలో ప్రభుత్వ గ్రంథాలయం.!

**- చూసి చూడనట్లు వెళుతున్న అధికారులు**
**- భయభ్రాంతులకు గురవుతున్న గ్రంథాలయానికి వచ్చే ప్రజలు**
**- మీ సొంత భవనాలు అయితే ఇలాగే వదిలేస్తారా ? అని ప్రశ్నిస్తున్న తడ మండల ప్రజలు**

**తడ, మేజర్న్యూస్:** తడ మండలం సముదాయంలోని గ్రంథాలయ కార్యాలయము నందు పిచ్చి మొక్కలు తో విష సర్పాలతో నిండిపోయి ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు చెట్లు పెరిగిపోయి అందులో పాములు చేరి కార్యాలయాలకు వచ్చే ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఉన్నాయి. మీ సొంత భవనాలు అయితే ఇలాగే వదిలేస్తారా అని కార్యాలయానికి వచ్చే ప్రజలు బాహటంగా విమర్శిస్తున్నారు. అధికారులు స్పందించి గ్రంథాలయం చుట్టూ ఉండే మొక్కలను తొలగించి కార్యాలయాలకు వచ్చే ప్రజలకు విష సర్పాల భారీ నుండి భద్రత కల్పించాలని తడ మండల ప్రజలు కోరుతున్నారు.




# గుంతల మయమైన పూతలపట్టు పంచాయతీ రోడ్లు

**- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి**

**పూతలపట్టు మేజర్న్యూస్:** మండలంలో పూతలపట్టు నుండి పోలవరం వెళ్లే రోడ్లు గుంతల మయం అయింది. ఈ రోడ్లో ప్రయాణం చేయాలంటే వాహన సోదరులు అనేక ఇబ్బందులు పడుతున్నారు గుంతల మయమైన రోడ్లో నీరు నిలిచి పారిశుభ్యం లోపించింది దీనితో అంటువ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయని అందుచేత గుంతలు పూడ్చి పారిశుద్ధ్యన్ని కాపాడాలని అనేకసార్లు పూతలపట్టు గ్రామపం చాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని పాపాన పోలేదు పారిశుద్ధ్యని కాపాడి ప్రజల ఆరోగ్యంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించి ఇంతవరకే గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయితీ అధికారులు పర్యవేక్షించి పిచ్చి మొక్కలు పేడ దెబ్బలు వీధులు, రోడ్లు లలో పారిశుద్ధ్యన్ని కాపాడి ప్రజలకు అంటూ రోగాలు రాకుండా చర్యలు తీసుకుని సంఘటన ఉన్నాయి అయితే పూతలపట్టు గ్రామపంచాయతీ కార్యదర్శి ఏ మాత్రం పారిశుద్ధ్యన్ని గురించి పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు కాబట్టి సంబంధించిన ప్రభుత్వ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# వారి సేవలో పలువురు ప్రముఖులు



**తిరుమల,మేజర్న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారికి మాజీ మంత్రి రోజా దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రముఖ సినీ నటి జ్యోతిక దర్శించుకున్నారు. బుధవారం ఉదయం స్వామి వారికి నిర్వహించే సుప్రభాత సేవలో పాల్గొని మొక్కులు చెల్లించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



ఆలయం వెలుపల వచ్చిన జ్యోతికకు శ్రీవారి చిత్రపటం జ్ఞాపికను అభిమానులు అందజేశారు. జ్యోతికతో ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.

# భావి తరాలకు మంచి చేకూరేలా ప్రభుత్వం కార్యక్రమాలు

**- మంత్రి అనగాని సత్యప్రసాద్**

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర దర్శించుకున్న ఏపీ రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మీడియాతో మాట్లాడుతూ భావి తరాలకు మంచి చేకూరేలా ఈ ఐదు నెలలో కాలంలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నడూ చూడని విధంగా లక్షకోట్ల పెట్టుబడులు, 50 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు సుపరిపాలన అందించే దిశగా అడుగు వేస్తున్నాం.



## పీజీ పరీక్షలు రోజు మార్చి రోజు నిర్వహించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో డిసెంబర్ లో పీజీ విద్యార్థులకు నిర్వహించే మూడవ సెమిస్టర్ పరీక్షలను రోజు మార్చి రోజు నిర్వహించాలని అకాడమిక్ ఎగ్జామినేషన్ డీన్ కిషోర్ సిఈ దామ్లా నాయక్ కు ఎస్ఎఫ్ఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఆయనను కలిసి వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశోధన విద్యార్థులను ఇన్విజిలేషన్ కి వినియోగించుకోవాలని కోరారు. పరీక్షలు రోజు మార్చి రోజు నిర్వహిస్తే పరిశోధక విద్యార్థులు వినియోగించుకుని ఆర్థికంగా తోడ్పడతారన్నారు. పరీక్షలు రోజు మార్చి రోజు నిర్వహించడం వల్ల చదువుకోడానికి వీలుగా ఉంటుందని, విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ఉంటారన్నారు. పరీక్షల కోసం పరిశోధక విద్యార్థులని వినియోగించుకోవడం వలన ప్రతిరోజు 150 రూపాయలు రెమ్యూనిరేషన్ ఇస్తారని, ఆయా డబ్బులతో ఆర్టికల్స్ రాసుకోవడానికి, ఎటువంటి ఫెల్లోషిప్ లేనివారికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, రవి ఆఫీస్ బేరర్స్ అశోక్, నరేంద్ర, వినోద్, నాయకులు వీరేష్, కిరణ్ పాల్గొన్నారు.

## వ్యాపారస్తులతో జీఎస్టీ అధికారులు అవగాహన సదస్సు



**సూళ్లూరుపేట, మేజర్న్యూస్:** సూళ్లూరుపేటలోని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు సూళ్లూరుపేటలోని వ్యాపారస్తులు (వర్తకులు) అందరికీ బుధవారం జిఎస్టి అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తిరుపతి జిల్లా జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్, షబీనా డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ 1, ఇందిరా ప్రియదర్శిని డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ 2, ప్రవీణ్ రెడ్డి, నరసింహులు, జయరాజు ఇతర జీఎస్టీ అధికారులు, సిబ్బంది పాల్గొని వ్యాపారస్తులకు సూచనలు ఇచ్చారు. ప్రధానంగా వ్యాపారస్తులు జీఎస్టీ నెంబర్ కు ఆధార్ లింక్ తప్పనిసరిగా చేసుకోవాలని,అమ్మకాలకు సంబంధించి బిల్లు కొనుగోలుదారులకు ఇవ్వాలని, ఆర్సిఎం, అద్దెలపై అవగాహన కల్పించారు. వ్యాపారస్తుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారస్తులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి తమకు గల అనుమానాలు నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులందరూ జిఎస్టి అధికారులకు తమ సందేహాలు నివృత్తి చేసిందానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## వర్చువల్ ఇంట్రాక్టివ్ వయా డిజిటల్ విధానాన్ని ప్రారంభించిన కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మేజర్న్యూస్:** మండలలోని సాధారణ సమావేశానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొ న్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో సాధారణ సమావేశంలో పాల్గొన్న అనంతరం మండల పరిషత్ కార్యాలయంలోని వయా (వర్చువల్ ఇం ట్రాక్టివ్ వయా డిజిటల్) డిజిటల్ విధానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, టీటీడీ బోర్డు డైరెక్టర్ వైద్యం శాంతరామ్, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, ఎంపీపీ అశ్విని, ఎంపీడీవో సాయి లహరి, తహసిల్దార్ చిట్టిబాబు, టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** మండలంలోని మారే పల్లి గ్రామానికి చెందిన కార్మికుడు శ్రీనివాసులు ఆదివారం మృతి చెందాడు. మృతుని కుటుంబానికి శ్రీ మహాలక్ష్మి గ్రూప్ ఎండి ప్రసాద్ బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి మంచి మనసును చాటుకున్నారు. మృతుని పిల్లలకు చదువులు కావలసిన సహాయ సహకారాలు అందజేస్తానని భరోసా ఇచ్చారు కార్యక్రమంలో శ్రీ మహాలక్ష్మి గ్రూప్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు



**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు లోక నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. అగ్గి చేనుపల్లి, దేవర గుడి పల్లి పంచాయతీలోని గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రమాకులపల్లిలో పొలం పిలుస్తుంది



**పుంగనూరు, మేజర్న్యూస్:** పట్టణంలోని చంద్రమాకులపల్లి, బోడెవారిపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారి ఏ డి ఏ శివకుమార్ అధ్యక్షతననిర్వహించారు ఆయన మాట్లాడుతూవ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం మరియు నూతన పద్ధతులు జోడించి రైతులు పెట్టె పెట్టుబడిని తగ్గుంచుకోవాలని వర్షాలు పడే సూచనలు ఉన్నాయిరాబోయే 2–3 రోజులు వరి కోతలు వాయిదా వేసుకోవాలని తెలిపారు.రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని రైతులకు పంటలకు సంబంధించి ఏ సమస్య ఉన్న అధికారులు, శాస్త్రావేత్తలా సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ టెక్నికల్ అధికారి ఫయాజ్ బాషా, వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

## కూటమి కృషితోనే స్థానికులకు శ్రీవారి దర్శనం : డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** స్థానికులకు శ్రీవారి దర్శనం భాగ్యం కల్పించిన కూటమి నేతలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం కృతజ్ఞతలు తెలిపారు. ప్రతినెల మొదటి మంగళవారం శ్రీవారి కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం టౌన్ క్లబ్ కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలభిషేకం చేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం తిరుమల శ్రీవారి దర్శన భాగ్యం కల్పించారన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిపై ఉన్న ఆశించలమైన భక్తి విశ్వాసంతో తిరుపతిని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. సిమ్స్ ఆసుపత్రి, బర్డ్ ఆస్పత్రి, తిరుమలలో అన్నదాన సత్రం, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు నాలుగు కాళ్ల మండపం వద్ద జరిగిన బహిరంగ సభలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్,టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు కృషి ఫలితంగానే తొలి పాలకమండలి సమావేశంలోనే తిరుపతి వాసులకి ప్రతి మంగళవారం తిరుమల శ్రీవారి దర్శన భాగ్యంకల్పించారని సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే అది కూటమి ప్రభుత్వంతోనే



సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పెరుమాళ్ మధు, హిందుస్థాన్ రఫీ, ప్రమోద్, సతీష్, ఐఎస్ ఖాజా, కాజా మొహిద్దిన్ పాల్గొన్నారు.

## నారా లోకేష్‌తో రెడ్డి వారి గురువారెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటన విచ్చేసిన సందర్భంగా రేణిగుంట విమానాశ్రయంలో తెలుగు దేశం నాయకులుతో కలిసి రెడ్డివారి గురువారెడ్డి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి స్వాగతం పలికారు.

## కాపునాడు అధ్యక్షులు గరికపాటి చంద్రయ్యకు ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తినియోజకవర్గం కాపునాడు అధ్యక్షుడుగా కాపు నాయకుడు గరికపాటి చంద్రయ్య నియమించడంతో శ్రీకాళహస్తి శ్రీహరి కళ్యాణమండపంలో గరికిపాటి చంద్రయ్యకు సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ పాల్గొని కాపునాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమితుడైన గరికిపాటి చంద్రయ్యకు శాలువా కప్పి. పూలదండ వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం కాపునాడు అధ్యక్షుడుగా నియమితుడైన గరికిపాటి చంద్రయ్యకు ఆయన అభినందనలు తెలియజేశారు, కాపుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. కాపు సోదరులతో కలసి కమ్యూనిటీ భవన్ ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. గత ఎన్నికలలో కూటమి విజయానికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏ విదంగా కృషి చేశారో అదే విధంగా కపునాడు నియోజకవర్గ అధ్యక్షుడుగా నియమితులైన చంద్రయ్య నియోజకవర్గంలో కాపు కులస్తుల అభ్యనతికై కృషీ చేయాలనీ కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం కాపునాడు అధ్యక్షుడుగా గరికపాటి చంద్రయ్య మాట్లాడుతూ నియోజకవర్గం కాపుల సహాయంతో నియోజకవర్గంలో ఉన్న పేద కాపులకు సహాయం చేసే విధంగా కార్యచరణ చేపడతానని. త్వరలోనే బలిజ భవనానికి నిర్మాణానికి కావాల్సిన ఏర్పాట్లు చేసి, బలిజ భవనం కళ్యాణమండపం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

## ఉత్తమ ప్రతిభతో ఛాంపియన్ షిప్ కైవసం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కుస్తీ, మట్కా పోటీలలో ఉత్తమ ప్రతిభతో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. ఈనెల 9 నుంచి 11 వరకు 68వ అంతర్ జిల్లాల అండర్ 17 కుస్తీ పోటీలు యాదమర్రి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థినిలు ఎస్ అమృత, ఎస్.వైష్ణవి కె.శారద అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నారు. అలాగే ఈనెల 9, 10 తేదీలలో రేణిగుంటలో జరిగిన అండర్ 17, 19 బాలికల విభాగంలో ఏడుగురు విద్యార్థినిలు పాల్గొని గట్కా ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం గుట్కా, కుస్తీ పోటీలలో పి.చందన, జి పల్లవి, జే ప్రసన్న, ఎం రాత్రి మొగధారమ్మ గోల్డ్ మెడల్, పూజ, తేజశ్రీ, తనుజ సిల్వర్ మెడల్ సాధించి ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థినీలకు విద్యుతో పాటు క్రీడల్లో రాణిస్తూ దేశానికి కీర్తి ప్రతిష్ట తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థినిలకు శిక్షణను అందించిన ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతిని ప్రత్యేకంగా అభినందించారు.

## యాదమరికి మధురగానంతో ప్రత్యేక స్థానం తెచ్చిన విద్యార్థి ధనుష్



**యాదమరి, మేజర్న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సోమవారం రోజున, జిల్లా స్థాయి దేశభక్తి గేయాల పోటిలో మొదటి స్థానం పొంది మంగళ వారం జోనల్ స్థా యిలో (ఉమ్మడి నాలుగు జిల్లాలు) కూడ మొదటి స్థాయిలో విజే తగా నిలచిన కె.గొల్ల పల్లె హైస్కూలు 8వతరగతి విద్యార్ది ధనుష్‌ను ప్రిన్సిపాల్ ఎపి.లలిత ప్రార్ధన సమయంలో అభినందినారు. ఈ విద్యార్థికి సాంఘిక శాస్త్ర ఉపాధ్యయులు మదన్ మోహన్ రెడ్డి, చిన్న దొరై తర్ఫీదు ఇప్పించినారు. విద్యార్ది ధనుష్‌ని మండల విద్యాశాఖ తరపున విద్యాశాఖ అధికారలైన రుక్మిణమ్మ,హెచ్.ఎల్.ఎన్ ప్రసాద్, పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘనాయకులు కనకాచారి, హిమబిందు, శివప్రసాద్,భాస్కర్ రెడ్డి సురేష్ రెడ్డి, టి.ఎన్.టి.యు నాయకులు మధు సూధన్, ఎస్.టి.యు నాయకులు గుణశేఖర్ హైస్కూల్ ప్లస్ నుంచి దామోదర రెడ్డి తదితరులు హార్షం వ్యక్తంచేసి, యాదమరి మండలంనకు ప్రత్యేక గుర్తింపు తీసు కొచ్చిన, పాఠశాల ఉపాధ్యాయ బృందంనకు తల్లిదండ్రులు ప్రశంసించినారు.

## రైతుల పంట పొలాల్లో మట్టి నమూనా పరిశీలన



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలం పొన్నగళ్ళు కత్తెరపల్లి గ్రామలందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు హేమలత రైతులు పంట పొలాల్లో వెళ్లి మట్టి నమూనాన్ని సేకరించారు, మండలంలోని రైతులు సాగు చేసే వరి, వేరుశెనగ పంటలకు దిగుబడి ఆధారిత పంటల బీమా, టమోట, మామిడి పంటలకు వాతావరణ ఆధారిత పంట బీమా ఉన్నది, పంట రుణాలు తీసుకోని రైతులు వరి పంటకు ఎకరా కు 84/– రూపాయలు, వేరుశెనగకు ఎకరాకు 60/– రూపాయలు ప్రీమియంను చెల్లించి దరఖాస్తు చేసుకోవలెను, పంట ఇన్సూరెన్సు చేసుకున్న రైతులకు పంట నష్టం వాటిల్లినచో వేరుశెనగ పంటకు ఎకరాకు 30000 రూపాయలు, వరి పంటకు ఎకరాకు 42000 రూపాయలు కవరేజ్ అవుతుంది, ప్రీమియం చెల్లింపు ఆఖరి తేదీ వేరుశనగ కి డిసెంబర్ 15 లోపు, వరి పంటకు డిసెంబర్ 30 లోపు చెల్లించ వలెను, రైతులు పూర్తి వివరాలకు రైతు సేవా కేంద్రాల అధికారులను లేదా మండల వ్యవసాయ అధికారిని హేమలత సంప్రదించవచ్చును, అలాగే ఆలత్తూరు పరిశీలించి రైతు పొలాల్లో సేకరించిన మట్టి నమూనాలు పరిశీలించడం జరిగింది.

## కంచర్ల శ్రీకాంత్‌కు ఎంబిసీ నాయకుల సన్మానం

**- ఎంబీసీ సంఘంలో పూసల రవి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ శాసనమండలి విగా నియమించడం పట్ల ఎంబిసీ నాయకులు ఆయన్ని ఘనంగా సన్మనించారు. అనంతరం కుప్పం పట్టణంలోనీ స్థానిక బీసీ కార్యాలయంలో సంచార జాతులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసల రవి అధ్యక్షతన జరిగిన యంబీసీ సమావేశంలో అత్యంత వెనుకబడిన యంబీసీ కులాల సంఘం నియామకాలు జరిగినాయి. ఈ నియామకాల్లో చిత్తూరు జిల్లా ఉపాధ్యచులు గా శివ దేవర్ (కుప్పం ) జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు గా కృష్ణమూర్తి (శాంతిపురం ) మురళీ కుప్పం నియోజకవర్గం అధ్యక్షులుగా బుదవారం నియమించడం జరిగింది. వీరందరు 3 సంవత్సరాలు ఈ పదవిలో ఉండి సంచార జాతులుకు చెందిన కులాల విధ్యా, ఉద్యోగ , ఆర్థిక, సామాజికంగా , రాజకీయంగా ఏదగడానికి తమ వంతు కృషి చేయాలని, పేద ప్రజలు ప్రభుత్వానికి వారధిగా ఉండి అందరి అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు రవి కొత్తగా ఎన్నికైన నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిరామలై కల్లర్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ తేవర్ , జోగి రమేష్, పాల్గొన్నారు.

## చౌడేపల్లె ఎస్ఐగా నాగేశ్వర్ రావు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** అసాంఘిక కార్యకలా పాలపై ఉక్కు పాదం మోపుతామని చౌడేపల్లె నూతన ఎస్ఐ నాగేశ్వర్ రావు తెలిపారు. చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఉత్తర్వుల మేరకు బుధవారం ఉదయం చౌడేపల్లె పోలీస్ స్టేషన్లో నూతన ఎస్ఐగా నాగేశ్వర్ రావు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ప్రతాప్ రెడ్డి మూడు నెలల క్రితం ఎస్ఐ ల సాధారణ బదిలీల్లో భాగంగా కడప జిల్లా కమలాపురం వెళ్లారు. దీంతో చౌడేపల్లె పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ పోస్టు మూడు నెలలుగా ఖాళీగా ఉండేది. ఈ క్రమంలో అన్నమయ్య జిల్లా, రాజంపేట లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ నాగేశ్వర్ రావు చౌడేపల్లెకి బదిలీ పై వచ్చారు. బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎస్సై మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటామని ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించి, సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు, జూదం,కోడి పందేలు తదితరాల వంటివి జరుగుతుంటే తనకు సమాచారం ఇస్తే వెంటనే అరికడతానని చెప్పారు. తన ఫోన్ నెంబర్ : 9440900698 సమాచారం అందించాలని కోరారు.

## పొలాలకు వెళ్లే దారి మూసివేతపై ఫిర్యాదు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని కొండామర్రి గ్రామపంచాయతీ కి చెందిన బోయపల్లి చెరువు కు,గోవిందరాజుల చెరువుకు వెళ్ళే తరతరాల నుండి ఉన్న దారిని ఈమధ్య కాలం లో గడ్డంవారి పల్లి గ్రామపంచాయతీ బత్తలాపురానికి చెందిన యలకపల్లి లక్ష్మినారాయణ అనువ్యక్తి అక్కడ ఈ మధ్య పట్టాదారు పాసుపుస్తకము చేయించుకుని తరతరాలుగా ఉన్న చెరువు ఆయకట్టుకు వెళ్ళే దారిని మూసివేయడం జరిగిందని బుదవారం నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు సుమారు 40-50 మంది వరకు చౌడేపల్లి తాహశిల్దార్ హనుమంతుని కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా మునీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దారిగుండా రెండుగ్రామాల ప్రజలు వెళ్తుంటారని,కావున అధికారులు వెంటనే సదరు దారివివాదాన్ని వెంటనే పరిష్కరించాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి స్కౌట్స్ అండ్ గైడ్స్ విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో సేకరించిన 35 వేల రూపాయలు విరాళాన్ని ముక్కంటిశుని దర్శనార్థం విచ్చేసిన కమీషనర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ముఖ్య కమీషనరు విజయరామరాజుకు అందజేశారు. వరదలు, ఇతర సహాయ కార్యక్రమాలకు వినియోగించే ముఖ్యమంత్రి సహాయనిధికి బాలికల ఉన్నత పాఠశాల, బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలకు చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ పట్టణంలో ఇంటింటికి వెళ్లి 35 వేలను సేకరించారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో రాష్ట్ర ముఖ్య కమీషనరుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కుమార్, తిరుపతి, పుత్తూరు ఉప విద్యా శాఖాధికారులు బాలాజీ, ప్రభాకర్ రాజు, ఎంఈఓ భువనేశ్వరి, జిల్లా స్కౌట్స్ కమీషనర్లు టి. రమేష్ బాబు, ఎం. ఎం. రెడ్డి, యూత్ చైర్మన్ ఎస్ కె అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## ట్యాక్స్ కట్టని ప్రైవేట్ బస్సును సీజ్ చేసిన ఆర్టీఓ

**- వాహనాలకు రికార్డులు సరిగా లేకపోతే ఫైన్ తప్పదు**

**- జిల్లా రవాణా శాఖ అధికారి మురళీమోహన్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** హైదరాబాదు నుండి తిరుపతి వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కరకంబాడి రహదారిలో జిల్లా రవాణా శాఖ అధికారి మురళీమోహన్ ఆపి తనిఖీ చేయగా తత్ సంబంధిత వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికెట్, నేషనల్ పర్మిట్ ఆథరైజేషన్, కట్టవలసిన త్రైమాసిక పన్ను లకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించకపోవడం వలన బస్సును స్వాధీనపరచి మంగళం ఆర్టిసి డిపో నందు స్వాధీనం చేయడం జరిగింది. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడపడం పట్ల అధికారులు ఆచర్యం చెందారు. వాహనంపై రెండు లక్షల రూపాయల వరకు పన్ను కట్టవలసి ఉంది. ముఖ్యంగా కాంట్రాక్ట్ క్యారేజీ వాహనాల బస్సు యజమానులు సంబంధిత వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ ను పరిశీలించి వాహనాన్ని ప్రయాణికుల సౌకర్యార్థం వినియోగించాలని , వాహనాలను సరైన కండిషన్లో ఉంచుకోవాలని, డ్రైవర్లని ప్రాణానికి ముందే బ్రీత్ అనలైజర్ ద్వారా మద్యం సేవించి ఉన్నాడా లేదా అని పరీక్షించాలని ఈ సందర్భంగా జిల్లారవాణా శాఖ అధికారి కొర్రపాటిమురళీమోహన్ తెలియజేశారు. ఈ మాసంలో ఇప్పటివరకు జిల్లాలో కోటి 80 లక్షల రూపాయల రూపంలో అపరాధ రుసుం పన్ను వసూలు చేశారు.



## దిశా నిర్దేశంతో నాయకుల్లో కొత్త ఉత్సాహం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై వివరిస్తూ నాయకుల్లో సరికొత్త ఉత్సాహాన్ని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రేకెత్తించారు. ఇటీవల నూతనంగా నియమితులైన డిసీసీలు, సిటీ ప్రెసిడెంట్లు, నియోజకవర్గ కోఆర్డినేటర్లు సమావేశం బుధవారం విజయవాడలోని ఏ కన్వెన్షన్ హాల్లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ నూతనంగా నియమితులైన వారికి పార్టీ పని విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం ఏఐసిసి-సిడబ్ల్యూ సి శాశ్వత ఆహ్వానితులు, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ డిపార్ట్మెంట్ల కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ కొప్పుల రాజు తిరుపతి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి వైస్ ప్రెసిడెంట్ కొరివి వినయ్ కుమార్, పిసిసి ప్రధాన కార్యదర్శి రాజీవ్ రతన్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు పాల్గొన్నారు.



## తెలుగు ప్రపంచ సాహితీ సదస్సులో ద్రావిడ విశ్వవిద్యాలయం ఆచార్యులు




**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ఖతార్ దేశపు రాజధాని దోహా నగరంలో నవంబరు 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన తొమ్మిదవ తెలుగు ప్రపంచ సాహితీ సదస్సులో ద్రావిడ విశ్వవిద్యాలయం నుండి తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ వేలం పళని, ప్రచురణల విభాగం పూర్వ అధ్యక్షులు డాక్టర్ డి ఉదయ కుమారి పాల్గొని ప్రసంగించారు. వేమన అనుసరించిన అచల యోగం పై డాక్టర్ పళని మాట్లాడుతూ అచల యోగులు శంకరుని అద్వైతాన్ని, రామానుజుల విశిష్ట అద్వైతాన్ని, మధ్వాచార్యుల ద్వైతాన్ని ఖండించారని, బుద్ధుడు ప్రవచించిన సమాధి స్థితి కంటే అచల స్థితి మరింత ఉత్తమమైనదని తెలిపారు. సమాధి స్థితిలో కూడా ఆత్మ అస్తిత్వాన్ని కలిగి ఉంటుందని అచల స్థితి ఆత్మను కూడా లయం చేసే ఓంకార రహిత స్థితి అని, ఇటువంటి గాఢమైన తత్వాన్ని కూడా వేమన సులభమైన తెలుగుపదాలతో తెలుగువారికి అందించారన్నారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, ఆంధ్ర కళావేదిక ఖతార్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సుకు భారత మాజీ ఉపరాష్ట్రపతి పద్మ విభూషణ్ వెంకయ్య నాయుడు, పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, కవి వక్త జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, సినీ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మొదలైన ప్రముఖులు అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు.

## విభిన్న ప్రతిభావంతులకు క్రీడా పోటీలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకల సందర్భముగా చిత్తూరు, తిరుపతి జిల్లా లోని విభిన్న ప్రతిభావంతులకు క్రీడా పోటీలు నవంబర్ 29, 30వ తేది ఉదయం 09:30 గంటలకు తిరుపతి పట్టణం నందు గల శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నారు. జిల్లాలలోని ఆసక్తి కలిగిన విభిన్న ప్రతిభావంతులు వారి సంక్షేమానికి పని చేస్తున్న సంఘాలు స్వచ్ఛంధ సంస్థలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని సహాయ సంచాలకులు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మధుమేహం, రక్తపోటు రోగులు పరీక్షలు చేసుకుని మందులు వాడాలి...



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** మధుమేహం,రక్తపోటు ఉన్న రోగులందరూ 108 వాహనం వద్ద పరీక్షలు చేసుకొని క్రమం తప్పకుండా మందులు వాడాలని డాక్టర్ నవీన రోగులకు సూచించారు. గురువారం తొగరాముడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని మావిళ్ళ పాడు గ్రామంలో104 ఎఫ్ పి సి వైద్య శిబిరంఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వచ్చిన రోగులకు బిపి, షుగర్, హెచ్ బిపరీక్షలు నిర్వహించారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు వారు తీసుకోవలసిన ఆహారనియమాలు, తేలికపాటి వ్యాయామంవంటివి పాటించాలని వైద్యాధికారి ఆరోగ్య సూత్రాల గురించి తెలిపారు. అదేవిధంగా సాధారణ రోగగ్రస్తులకు కూడావైద్య పరీక్షలు చేపట్టి ఉచిత మందులు సరఫరా చేశారు. ప్రతి నెలలో జరిగే 104 వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా తల్లంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్ క్లినిక్ లోఅందిస్తున్న ఆరోగ్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జ్వరాలు బారిన పడకుండా ఇంటి పరిసరాలు శుభ్రం గా ఉంచుకోవాలని శిబిరంలో హాజరైన వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ జనార్ధన్, ఎమ్ ఎల్ హెచ్ పిరనూషా, ఆశా కార్యకర్తలు లక్ష్మి, లలిత, భోగమ్మ, సుమతి, భూలక్ష్మి, సుజాతలు పాల్గొన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపట్నం పంచాయతీ పరిధిలోని యమదిన్నెపాలెం గ్రామంలో దారుణం నెలకొంది యమదిన్నెపాలెం ఎస్టి కాలనీలో కరెంట్ సర్క్యూట్ వల్ల ఒక గుడిసె తగలబడిపోయినది దానికి సంబంధించిన వాళ్ళ వివరాలు ఈటిపాకుల రమేష్ తండ్రి మణి అని తెలిపారు. ఈ ఘటన వల్ల ఆస్తి నష్టం సుమారు 50000 వేల రూపాయలు ఆస్తి నష్టమని తెలిపారు.



# ఈ-ఐసీయూ టెక్నాలజీతో ప్రపంచ స్థాయి క్రిటికల్ కేర్ సేవలు

**ఆధునిక వైద్య సేవలపై అపోలోతో శ్రీమారుతి హాస్పిటల్ ఒప్పందం : డాక్టర్ మారుతి కృష్ణ**

**క్లిష్టమైన వైద్య సేవలకు శ్రీమారుతితో భాగస్వామ్యం డాక్టర్ రామకృష్ణన్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** చెన్నై అపోలో హాస్పిటల్, శ్రీమారుతి హాస్పిటల్ సంయుక్త ఒప్పంద కార్యచరణతో తిరుపతిలో రోగులకు ప్రపంచ స్థాయి క్రిటికల్ కేరి సేవలు ప్రారంభించారు. ఈ-ఐసీయూ టెక్నాలజీతో ప్రపంచ స్థాయి క్రిటికల్ కేర్ సేవలును అందుబాటులోకి తీసుకొచ్చినట్లు శ్రీమారుతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మారుతి కృష్ణ తెలిపారు. అపోలో హాస్పిటల్, శ్రీమారుతి హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ-ఐసీయూ టెక్నాలజీ క్రిటికల్ కేర్ సేవలపై బుధవారం ఓ ప్రైవేటు హెూటల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరి ఇరువురు హాస్పిటల్ చేసుకున్న ఒప్పందం మేరకు ఇ-ఐసీయూ టెక్నాలజీ క్రిటికల్ కేర్ సేవలను ఆవిష్కరించి వాటి వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు మాధవ నాయుడు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో సరికొత్త వైద్య టెక్నాలజీతో ప్రజలకు సేవలు అందిస్తున్న ఆసుపత్రి అపోలో అన్నారు. అలాంటి ఆసుపత్రితో తిరుపతిలోని శ్రీమారుతి హాస్పిటల్ ఈ-ఐసీయూ టెక్నాలజీ క్రిటికల్‌కేర్ సేవలను ప్రజలకు అందుబాటులో తేవడం అభినందనీయమన్నారు.



ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందిస్తున్న అపోలో ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో అత్యవసర పరిస్థితులలో ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఈ ఆధునిక టెక్నాలజీతో సేవలందించనున్నట్లు తెలిపారు. వైద్యం కోసం రోగులు వ్యయప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా తక్కువ ఖర్చుతో నాణ్యమైన అంతర్జాతీయస్థాయి వైద్యం అందించే అవకాశముంటుందన్నారు. తిరుపతిలో తొలిసారిగా ఈఐసీయూ వ్యవస్థను మారుతీ ఆసుపత్రి యాజమాన్యం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం మారుతీ హాస్పిటల్ ఎండీ మారుతీ కృష్ణ మాట్లాడుతూ రోగిని క్లిష్టపరిస్థితి నుంచి కాపాడేందుకు అవసరమైన క్రిటికల్‌కేర్ సెంటర్లు, నాణ్యమైన సిబ్బంది కొరత ప్రధానసమస్యగా మారిందన్నారు. ఇందు కోసం టూవే పర్యవేక్షణ, హైస్పీడ్ ఇంటర్నెట్ ద్వారా ఈ స్మార్ట్ టెక్నాలజీతో ఈఐసీయూ ఏర్పాటు చేసేందుకు అపోలో ఆసుపత్రితో అనుసంధానంగా మారుతీ ఆసుపత్రి పనిచేయనుందని తెలిపారు. దీంతో నాణ్యమైన చికిత్సతో పాటు మెరుగైన ఫలితాలకు అవకాశముంటుందన్నారు. చెన్నై అపోలో హాస్పిటల్స్‌తో అనుబంధం ఏర్పడి, ఈస్మార్ట్ టెక్నాలజీ ద్వారా మా క్రిటికల్ కేర్‌ను అనుసంధానం చేయడం ఆనందంగా ఉందన్నారు. దీని ద్వారా తమ ఆసుపత్రిలో ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అపోలో క్రిటికల్ కేర్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణన్, ప్రొఫెసర్ రవి పి.మహాజన్, సీఈఓ నవీన్, డాక్టర్ ఆర్కే వెంకటాచలం, ఉమాశంకర్, మారుతి హాస్పిటల్ డాక్టర్లు నరసింహ, మహేష్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, సిద్ధార్థ, తేజ రావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.70లక్షలతో పుంగనూరు అభివృద్ధి పనులు ప్రారంభం

**టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బుధవారం మండల నాయకులతో నియోజకవర్గ ఇంచార్జ్ రామచంద్రారెడ్డి సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ 70లక్షల రూపాయలతో పుంగునూరు అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయన్నారు. మండలాలలోని ప్రజలు సభ్యత్వ నమోదుకు పెద్ద ఎత్తున ఆత్రుత చూపుతున్నందుకు అందరికి ధన్యవాదములు తెలియజేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అవుతున్నదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రం అభివృద్ధి వైపు ప్రయాణించడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. అదేవిధంగా మూలభాగల్, రామసముద్రం రొడ్లు గుంతల మయమయ్యాయి. వెంటనే వాటిని మరమ్మత్తులకు టెండర్లు ద్వారా పనులు ప్రారంభిస్తాం, పుంగనూరు పట్టణంలో మురుగు కాలువలు, అభివృద్ధి పనులకు డెబ్బై లక్షల రూపాయల టెండర్ల ద్వారా పనులను కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాధవరెడ్డి సి.వి.రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు, శ్రీకాంత్, సయ్యద్ సుహెల్ భాషా,





మోపురి మోహన్ సల్లవారి పల్లి హరికృష్ణ రెడ్డి, గంగాధర్, కంగా నెల్లూరు వెంకటరమణ భీంగనపల్లి మాజీ సర్పంచ్ రమణ వడ్డెర సంఘం నాయకులు సుబ్రమణ్యం, సంజీవ రాంబాబు, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామ్మూర్తి నాయుడు కర్మక్రియల ఏర్పాట్లు మంత్రి పరిశీలన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియలకు రాష్ట్ర ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు ఎమ్మెల్యే, ఎంపీలు ఉన్నతాధికారులు, హాజరు కానున్న నేపథ్యంలో బుధవారం



నారావారివల్లిలో ఏర్పాట్లను కలెక్టర్ డా.ఎస్.వేంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడుతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ పరిశీలించారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే పులివర్తి నాని ఘన స్వాగతం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియలలో పాల్గొనడానికి బుధవారం రాత్రి 7.25 గంటలకు చంద్రగిరి మండలం,నారావారి పల్లి గ్రామానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియలు గురువారం ఉదయం నారావారి పల్లి ముఖ్యమంత్రి స్వగృహం నందు నిర్వహించే నారా రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలలో పాల్గొనడానికి నారావారి పల్లి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చంద్రగిరి ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్యే ఎస్.సి.వి.నాయుడు ప్రజా ప్రతినిధులు గ్రామస్థులు స్వాగతం పలికారు.



# మత్స్యకారులను సురక్షితంగా కృష్ణపట్నం పోర్ట్‌కు చేర్చిన జిల్లా యంత్రాంగం

**సకాలంలో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

సముద్రంలో చిక్కున్న మత్స్యకారులు సురక్షితంగా కాపాడి కృష్ణపట్నం పోర్ట్ కు చేర్చడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాయుగుండం బలపడి తుఫాన్ తీవ్రతరం అవుతుందని, దీని ప్రభావం వలన ఈ నెల 26 నుండి 28 వరకు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ముందస్తుగా మత్స్యకారులను సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది. అయినప్పటికీ నెల్లూరు జిల్లాకు చెందిన తొమ్మిది మంది మత్స్యకారులతో కూడిన మెకనైజేడ్ బోట్ తిరుపతి తీరం వాకాడు మండలంలోని వడపాలెం, వై.టి.కుప్పానికి సముద్రంలో 14కిలో మీటర్ల దూరంలో బోట్ ఇంజను పాడైపోవడంతో బోట్‌లో ఉన్న జాలర్ల నుండి అందిన సమాచారం మేరకు 26వతేదీ సాయంత్రం మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వారికి తెలుపగా వారు సత్వరమే స్పందించి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సంప్రదించి సంబంధిత కృష్ణ పట్నం పోర్టు వారి సహకారంతో వెంటనే పెద్ద పడవల సహాయంతో దుగ్గరాజపట్నం వద్ద చిక్కుకుపోయిన IND TN 02 MM 2588 బోట్‌తో పాటు బోగోలు మండలం పాతపాలెం, చెన్నరాయునిపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారులను సురక్షితంగా బుధవారం ఉదయం 10 గంటలకు కృష్ణపట్నం చేర్చడం జరిగిందనీ తెలిపారు. సదరు మత్స్యకారులు వెంటనే స్పందించి తమను కాపాడిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్‌కి వారి యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.



**రెస్క్యూ చేయబడిన మత్స్యకారుల వివరాలు:**

సీహెచ్.రమేష్, కె.ఏడుకొండలు, కె.చిట్టిబాబు, కె.తిరుపతి, వి.హరిబాబు, వై.అరవండి, కె.వెంకట రమణయ్య, సి.హెచ్ శివాజీ, ఎ.తిరుపతిలు ఉన్నారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116




## బాల్య వివాహ ముక్త్ భారత్ ప్రచార కార్యక్రమం

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవల అధికారం అమరావతి వారి మార్గ నిర్దేశాల మేరకు కుప్పం జూనియర్ డివిజన్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ అరిఫా షేక్ బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ మన భారతదేశంలో గతంలో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగేవని కాలక్రమమైన వాటి ప్రభావం తగ్గుతూ వస్తుందని ఇంకా కూడా అక్కడక్కడ ఈ బాలివివాహాలు అనేవి జరుగుతూ ఉంటూనే ఉన్నాయి కాబట్టి వాటిని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించి గ్రామాల్లో వీటిపై అవగాహన కల్పించాలని అందుకు విద్యార్థినిలు ఆయన మీరు ఈ కార్యక్రమానికి నడుంబిగిస్తే తొందరగా ప్రజలకు అవగాహన కలుగుతుందని ఆమె తెలిపారు. అంతేకాకుండా ఈ ఆధునిక తరంలో ప్రతి ఒక్క మహిళ కూడా మగవారికి దీటుగా వారికి సమానంగా ప్రతి రంగంలోనూ రాణిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థిని కూడా చదువుపై దృష్టి సారించి తమ సొంత కాళ్లపై నిలబడి సమాజానికి సేవలు అందించాలని విద్యార్థినిలకు సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ వారి తరపున ప్రచారం లభించడం ఎంతో శుభ సూచకమన్నారు. అంతేకాకుండా లయన్స్ క్లబ్ వారు గుడిపల్లి కస్తూరిబా స్కూలను లయన్స్ క్లబ్ ద్వారా దత్తకు తీసుకుని వారికి ఉచితంగా స్వీయ రక్షణ మరియు యోగ వంటి వాటిని విద్యార్థినిలకు నేర్పిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని లయన్స్ క్లబ్ వారిని ఆమె కొనియాడారు. తమ లయన్స్ క్లబ్ ద్వారా ఇంతటి మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు తాము ఎంతో గర్విస్తున్నామని సివిల్ జడ్జ్ ఆరిఫా షేక్ కు లయన్స్ క్లబ్ డైరెక్టర్ డా.ఎ. మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పీజీ సెల్వం, సెంథిల్, పాఠశాల ఉపాధ్యాయనిలు పాల్గొన్నారు.

.

## జాతీయ కాపు సంఘ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులకు సన్మానం



**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ బసివిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన విజయబాబు జాతీయ కాపు సంఘ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడుగా నియమితులైనందున విజయబాబును కొత్తపల్లి గ్రామానికి చెందిన యువత అతని స్వగృహంలో మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి దుశ్యాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురునాథం, దాసరి సతీష్, జీవన్ కుమార్, మోహన్ కుమార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ



గూడూరు రూరల్ మేజర్ న్యూస్: ప్రగతి సేవా సంస్థలి ఆధ్వర్యంలో కీర్తిశేషులు పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి సహకారంతో గూడూరు బాలాజీ నగర్ లోని ప్రగతి ఆఫీస్ లో నిరుపేదలైన 15 కుటుంబాలకు 18 రకాల పలసరుకులను పంపిణ. చేచారు. అధ్యక్షులు కటివేట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరా లుగా ప్రతి నెల 15 కుటుంబాలకు 18 రకాల ఫల సరుకులు పంపిణీ చేయడానికి. సహయ సహకారాలు అందించిన పోనక మల్లికార్జున రెడ్డి వారి కుటుంబ సభ్యులకి భగవంతుని ఆశీస్సులు నిండుగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్. ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు, రవి , రాము, ప్రభాకర్. పోతిరెడ్డి పెంచలయ్య, సర్విశెట్టి నాగరాజు, మల్లికార్జు.కృష్ణారెడ్డి.సంచి ముని ప్రసాద్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతోట, నలగామల గ్రామాల్లో పొలం పిలుస్తుంది




**వాకాడు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రశ్నిస్తాత్మకంగా ప్రవేశపెట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సాగు పై రైతులకు వ్యవసాయ శాఖ అధికారిణి దీప అవగాహన కల్పించారు. బుధవారం వాకాడు మండలం చిన్నతోట, నలగమాల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా వాకాడు మండల అగ్రికల్చర్ ఏవో దీప మాట్లాడుతూ రైతులు బీమాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, డిసెంబర్ 15 లోపు వేరుశనగ, డిసెంబర్ 31 లోపు వరి తప్పనిసరిగా ప్రీమియం చెల్లించాలని ఆమె సూచించారు. అలాగే వేరుశనగ ను వేయబోవు రైతులు విత్తనానికి మందును పట్టించి చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మయ్య, రాంబాబు, రైతులు తదితరులున్నారు.

# సాదా సీదాగా మండల సర్వసభ్య సమావేశం



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి ఎక్కడ..? అమలు ఏది...! కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతూ ఉందని పత్రికల్లో వస్తున్న స్పందించని అధికారులు...ఇదేనా మండల సర్వసభ్య సమావేశంలో చర్చించాల్సిన విషయాలు అంటూ వాపోతున్న మండల ప్రజలు..మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మహాసముద్రం హేమలత సురేష్ రెడ్డి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా సాగింది. మొదటగా పెనుమూరు పాత్రికేయుడుగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన శివశంకర్ ఆత్మ శాంతి చేకూర్చాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. చర్చలను ప్రారంభించారు.గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,తదితర అంశాలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నామమాత్రంగా సాగింది.పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు రాక,వచ్చిన వారితోనే సమావేశాన్ని తూ తూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశానికి పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడం పలువురిని విస్మయానికి గురి చేసింది.మండల సర్వసభ్య సమావేశానికి పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో ప్రజల సమస్యలను వివరించే వారు లేరని,అధికారులు ఆడిందే ఆట-పాడిందే పాటగా మారిందని ప్రజలు వాపోతున్నారు.మండల సర్వసభ్య సమావేశంలో మండల సమస్యలపై కానీ అభివృద్ధి పై కానీ సమగ్రంగా చర్చజరిగినదాఖలాలులేవనివాపోతున్నారు.మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరిగినవి, జరుగుతున్నాయో మండల ప్రజలకు తెలియదు.సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులకు,వచ్చిన నిధులపై ఖర్చు అయిన తీరుపై సమావేశంలో ఇప్పటివరకు ఎవరూ అడిగి చర్చకు దారి తీసిన దాఖలాలు కనిపించడంలేదని ప్రజలు చెబుతున్నారు.దీనివల్ల సర్వసభ్య సమావేశం ప్రతిసారి నామమాత్రంగానేజరుగుతుంది.ఇప్పటివరకు జరిగిన సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మానాలు అవి అమలు అయిన తీరు ఎవరికి తెలియవు.ఈ సమావేశంలో సమస్యలపై చర్చకు దారి తీసే నాయకులేమండలంలోకరువయ్యారు.గ్రామపంచాయతీ గురించి సర్పంచులు ఎంపీటీసీలు కానీ చర్చించే ప్రస్తావన కొరవడితే,మండల పరిషత్ లోని అభివృద్ధి నిధుల గురించి చేసే పనుల గురించి సర్పంచులు అడిగే ప్రస్తావన లేదు.దీంతో మండలంలో అభివృద్ధి ఎక్కడ జరుగుతుందో ఎవరికి తెలిసే పరిస్థితి లేదు.కాబట్టి ఇప్పటికైనా మండల సర్వసభ్య సమావేశాన్ని పటిష్టంగా ఏర్పాటు చేసి మండలంలో వివిధ శాఖలు పనిచేస్తున్న తీరు,వాటి అభివృద్ధి, వచ్చిన నిధులపై సమగ్రమైన చర్చ జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి, తాసిల్దారు శ్రావణ్ కుమార్, జడ్పిటిసి దొరస్వామి యాదవ్, ఈఓ ఆర్ డి ఉమామహేశ్వర, విద్యుత్ శాఖ ఏఈ తులసి ప్రసాద్ , ఉపాధి హామీ ఏపీ గుణశేఖర్, వెలుగు ఏపీఎం చిరంజీవి , నేటిపారుదల శాఖ రమేష్ బాబు, మండల వైద్యాధికారి హర్షవర్ధన్ రెడ్డి, ఎంఈఓ లు భాస్కర్ నాయుడు, పంచాయతీరాజ్ శాఖ ఇన్చార్జ్ చరణ్, సర్పంచులు దూది వెంకటేష్, జయ చంద్రారెడ్డి, మురళి కుమార్ రెడ్డి, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ఫొటోగ్రాఫర్ల నూతన కార్యవర్గ ఎన్నిక

**- అధ్యక్షులుగా ఉమాపతి నాయుడు ఏకగ్రీవం**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం పట్టణంలోనీ టీ.బి రోడ్డులో సంఘంలో నిర్వహించారు. ఈ కార్యవర్గా నికి అధ్యక్షులుగా ఉమాపతి నాయుడును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శరత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా శివ రాయల్ ,ఉప కార్యదర్శిగా నవీన్, కోశాధికారిగా మహేంద్ర(గురు)లు ఎన్నికయ్యారు.వీరికి పాత కార్యవర్గ సభ్యులు, నాయకులు నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ సమస్యలు ఎన్ని ఎదురైనా అందరం ఐకమత్యంగా ఫొటో విడియో గ్రాపార్స్ అసోసియేషన్ ని ముందుకు నడిపే విధంగా కృషి చేయాలని వారు కోరారు. అలాగే విధి నిర్వహణలో సమస్యలు తలెత్తితే కార్యవర్గ సభ్యులకు తెలపాలని అసోసియేషన్ కోసం నిరంతరం కష్టించి పనిచేసి అభివృద్ధి పథంలో యూనియన్ ను నడిపేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. అందరినీ కలుపుకొని ఎన్నికైన సభ్యులం దరం ముందుకు వెళ్తామన్నారు. నూతన కార్యవర్గానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఉమాపతి నాయుడు,లేపాక్షి, గౌస్,శంకర్, కుప్పం ఫోటో గ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలి



**గూడూరురూరల్ మేజర్ న్యూస్:** విద్యార్థులు యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వాటిని నిరోధించాలని గూడూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కరిమాబి పేర్కొన్నారు. మంగళవారం గూడూరు రెండో పట్టణంలోని శ్రీ స్వర్ణాంధ్ర భారతి జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం వాటి అనర్థాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన అవగాహన కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వలన కలిగే అనార్థాలు మత్తు పదార్థాలు (గంజాయి, సిగరెట్, గుట్కా మెదలైనవి) తీసుకుంటే శరీరానికి జరిగే నష్టాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు విద్యార్థులు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఈ ఎస్‌టిఎఫ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్ శేషమ్మ, హెడ్ కానిస్టేబుల్ ఎం వేణుగోపాల్, కానిస్టేబుల్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు



**కెవిబిపురం, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం రాచ గున్నేరి హైస్కూల్లో రాజ్యాంగ దినో త్సవం సందర్భంగా రాచగు న్నేరి గ్రామపం చాయతీ సర్పంచ్ డాక్టర్ నర్రా భార్గవి సూ చనలతో హైస్కూ ల్లో పిల్లలకు క్విజ్ పోటీలు నిర్వహించి రాచ గున్నేరి మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు గ్రామపంచాయతీ సెక్రటరీ గోవిందస్వామి ఆధ్వర్యంలో వెల్ఫేర్ సురేష్ సహకారంతో వార్డు మెంబర్లు సి భాస్కర్ గ్రామస్తులు ముని బాబు రమణయ్య నాయుడు ముని రామయ్య రాజేంద్ర యాదవ్ తదితరుల సహకారంతో పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించి వారిని ప్రోత్సహించడం జరిగింది.

## సి.ఆర్ రాజన్‌కు శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్లు



**కుప్పం,మేజర్ న్యూస్:** వన్నెయకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సిఆర్ రాజన్ బుధవారం కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విచ్చేసిన సందర్భంగా కుప్పం టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు జాకీర్, జిమ్ దాము, మాజీ ఎంపీటీసీ ఉమాపతి ఆయనకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సి.ఆర్ రాజన్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వన్నెయకుల క్షత్రియ కులస్తుల అభివృద్ధి దృష్టిలో ఉంచుకుని, వారి సంక్షేమం కోరి వన్నెయకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా తనను నియమించారన్నారు. వన్నెయకుల క్షత్రియ కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తానని సిఆర్ రాజన్ హామీ ఇచ్చారు.

### ఎమ్మెల్యే కలికిరి వరసిద్ధిని ప్రసాదాలు అందజేత



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధివినాయక స్వామి వారి దేవస్థానంలో ఇటీవల నిర్వహించిన పవిత్రోత్సవాలు విజయవంతం ముగించుకుని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పట్టెం గురుప్రసాద్ బుధవారం పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పవిత్ర మాలాలను స్వామివారి తీర్థ ప్రసాదాలను శాసనసభ్యులు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, అర్చకులు, వేద పండితులు, బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నిర్మూలనకు సమష్టిగా పని చేద్దాం

## - ప్రగతి సంస్థ డైరెక్టరు కేవీ రమణ




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** బాల్య వివాహా నిర్మూలనకు సమిష్టిగా పని చేద్దామని ప్రగతి సంస్థ డైరెక్టరు కేవీ రమణ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బాల వివాహ్ ముక్త్ భారత్'కు మద్దతుగా తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ డైరెక్టరు కేవీ రమణ మాట్లాడుతూ దేశ రాజధాని న్యూఢిల్లీలో జరుగుతున్న బాల్య వివాహ రహిత భారతదేశం కార్యక్రమానికి మద్దతుగా తిరుపతిలో కూడా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ముఖ్యంగా అధికార యంత్రాంగం సహకరిస్తే బాల్య వివాహాలు చాలా వరకు అరికట్టవచ్చని కేవీ రమణ అభిప్రాయపడ్డారు. బాల్య వివాహ రహిత భారతదేశం కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం హర్షణీయమన్నారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా తిరుపతి జిల్లాలో ప్రగతి సంస్థ ప్రదర్శనలు, ప్రతిజ్ఞ చేపడుతోందన్నారు. ఇందుకు అధికారులు సహకరించాలని కేవీ రమణ విజ్ఞప్తి చేశారు. బాలల హక్కులు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాలల హక్కుల రక్షణ కోసం దేశ వ్యాప్తంగా 400కి పైగా జిల్లాల్లో 250కి పైగా స్వచ్ఛంధ సంస్థలు పని చేస్తున్నాయని. ఇందులో ప్రగతి సంస్థ ఒక్కటని కేవీ రమణ ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు తాము చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ఉపాధ్యాయులు, అంగన్ వాడీలు,ఆశా వర్కర్లు, ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన కోరుకున్నారు. ముఖ్యంగా ఇందుకు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధుల సహకారం చాలా అవసరమని కేవీ రమణ అభిప్రాయపడ్డారు. బాల్ వివాహ్ ముక్త్ భారత్ కోసం క్షేత్ర స్థాయిలో ప్రచారం చాలా ముఖ్యమన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అన్ని గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో ప్రతిజ్ఞ చేయాలన్నారు. బాల్య వివాహాల గురించి సులభంగా తెలియజేయడానికి ఒక జాతీయ పోర్టల్ ను కూడా ప్రభుత్వం ఆవిష్కరించిందని ఈ సందర్భంగా కేవీ రమణ గుర్తు చేశారు. ఇక బాల్య వివాహాలకు పేదరికం ప్రధాన కారణమన్నారు. బాల్య వివాహాల సూచిలో దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రస్తుతం దేశంలో 23.3శాతం బాల్య విహహాలు జరుగుతున్నాయని కేవీ రమణ గుర్తు చేశారు. తిరుపతి జల్లాలో బాల్య వివాహాలు శాతం 29 గా ఉందన్నారు. 2030నాటికి బాల్య వివాహాల రహిత భారత్ ను చేయాలని కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఇది చాలా హర్షించదగ్గ విషయమన్నారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో కొన్ని కులాలకు సంబంధించిన వారు బాల్య వివాహాలు చేయడం ఆచారంగా వస్తోందని కేవీ రమణ చెప్పారు. బాల్య వివాహాల సంఖ్య తగ్గిస్తున్నామే కానీ పూర్తిగా నిర్మూలించ లేక పోతున్నామన్నారు. స్వచ్ఛంథ సంస్థలు, అధికార యంత్రాంగం కలసి పని చేస్తే బాల్య వివాహాలు పూర్తిగా నిర్మూలించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బాలక్య వివాహాల నిర్మూలన అనేది ఒక మహత్తర కార్యం అన్నారు. చైతన్యంతోనే ఈ బాల్య వివాహాలు నిర్మూలన సాధ్యమన్నారు. బాలికలకు వివాహ వయసు 21కి పెంచాలని ఆయన అభిప్రాయపడ్డారు. యువత చెడు మార్గంలో పయనించడం వలన సమాజానికి చేటు జరుగుతోందన్నారు. బాల్య వివాహాల విషయంలో బాలికలు బలి అవుతున్నారని చంద్రశేఖర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇక అడిషనల్ డీఎం అండ్ హెచ్ వో శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... బాల్య వివాహాల వలన బాలింతలు, శిశు మరణాలు పెరుగుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుపతి జిల్లాలో తడ. నాయుడుపేట. గూడూరు. యర్రావారిపాళెం మండలాల్లో బాల్య వివాహాల సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. నిరక్షరాస్యత, పేదరికం బాల్య వివాహాలకు ప్రధాన కారణమన్నారు. బాల్య వివాహాల వలన శారీరక, మానసిక అభివృద్ధి కుంటుపడి భావి సమాజానికి హాని జరుగుతుందన్నారు. గిరిజనుల్లో బాల్య వివాహాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వీటిని నివారించడానికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. భావి సమాజం కోసం ఆడపిల్లలను కాపాడు కోవాలని శ్రీనివాసులురెడ్డి సూచించారు. ఇక నోడల్ ఆఫీసరు వాసంతి మాట్లాడుతూ బాల్య వివాహం సాంఘిక దురాచారమని ఈ దురాచారం రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఈ వివాహాలు ఎక్కువగా ఎస్సీ ఎస్టీ కులాల్లో జరుగుతున్నాయని వీటి వలన జరిగే అనర్థాలపై వారికి అవగాహన కల్పించాలన్నారు. ఇక మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు రవీంద్ర మాట్లాడుతూ దేశంలో 23శాతం పైగా బాల్య వివాహాలు ఇంకా జరుగుతుండటం బాధాకరమన్నారు. వీటికి మూల కారణం అన్వేషించాలన్నారు. పేదరికం, ఆర్థిక స్థితి, అవిద్య కారణంగా ఈ దురాచారం ఇంకా కొనసాగుతోందని రవీంద్ర అభిప్రాయ పడ్డారు. ఈ దురాచారం నిర్మూలించాలంటే సమిష్టి కృషి అవసరం అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు మెప్మా తనవంతు సహకారం అందిస్తుందన్నారు. ఇక డీఆర్ డీఏ ప్రాజెక్టు డైరెక్టరు శోభన్ బాబు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఇప్పటికీ 29శాతం బాల్య వివాహాలు జరుగుతుండటం బాధాకరమన్నారు. 1920లోనే బ్రిటీషు ప్రభుత్వం బాల్య వివాహాల నిర్మూలన చట్టం అమల్లోకి తెచ్చిందన్నారు. 2003 నుంచి రాష్ట్రంలో బాల్య వివాహాల నిర్మూలన చట్టం పకడ్బందీగా అమలు చేస్తున్నారన్నారు. అయినా బాల్య వివాహాలు కొన్ని తెగల్లో జరుగుతూనే ఉన్నాయన్నారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో బాల్య వివాహాలపై తాను ప్రత్యేకంగా పని చేశానని శోభన్ బాబు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు డీఆర్ డీఏ తనవంతు సహకారం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టరు జయలక్ష్మి, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టరు చెన్నయ్య, విన్స్ సంస్థ డైరెక్టరు మీరా ఎస్ఎస్ఏ అధికారి శ్రీధర్. న్యాయవాది సుబ్రహ్మణ్యం. మహిళా పోలీసు స్టేషన్ కానిస్టుల్ మునిరాజా. ఐసీడీఎస్ అధికారులు. అంగన్ వాడీ కార్యకర్తలు, ప్రగతి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా కుంకుమార్చన

**శ్రీకాళహస్తి దేవస్థానం మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా ఎనిమిదవ రోజు బుధవారం లక్ష బిల్వార్చన కుంకుమార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అభిషేక గురుకుల రాజేష్ గురుకుల్. వేద పండితులు, అర్చకులు. ఆలయ అధికారులు. సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.



## నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరు లో రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిధిగా విచ్చేసిన గూడూరుఆర్. టిఓ. బిఎస్.కె. కిషోర్ మరియు కె.ప్రభాకర్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డు నిబంధనల గురించీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా కళాశాల డైరెక్టర్




డా.దత్తాత్రేయ శర్మ, ప్రిన్సిపాల్ డా.వి. రవిప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమా లు ద్యారా విద్యార్థులకు రోడ్డు నిబంధనలపై ఒక మంచి అవగాహన కలుగుతుందని తెలియజేసారు.ఆర్. టి. ఓ. బి.ఎస్.కె. కిషోర్ మాట్లాడుతూ అందరూ ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండాలి, ర్యాష్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి. పాదచారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, నెమ్మదిగా మరియు జాగ్రత్తగా రైడ్/డ్రైవ్ చేయాలి. ద్విచక్ర వాహనాలు నడపడానికి హెల్మెట్ ధరించడం తప్పనిసరి, ఇది భద్రతలో ముఖ్యమైన భాగం, తీవ్రమైన గాయాలను నివారించడంలో సహాయపడుతుంది అని తెలియజేసారు. కె.ప్రభాకర్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ లైసెన్స్ దరఖాస్తుదారు నాన్-గేర్డ్ వాహనానికి కనీసం 16 సంవత్సరాలు , గేర్ ఉన్న వాహనానికి 18 సంవత్సరాల వయస్సు ఉండాలి. కళాశాల బోధన తరగతులు తప్పిపోకుండా ఉండేందుకు విద్యార్థులకు 15 నిమిషాల్లో ఎల్ఎల్ఆర్‌ని పొందడానికి మేము సహాయం చేస్తాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ అధికారి కోటేశ్వర్ రావు , కొండారెడ్డి, అధ్యాపక అద్యపకేతర బృందం, వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాళెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాలు పూర్తయ్యిందన్నారు. ఈ రాజ్యాంగం ద్వారా సర్వ సత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రంగా ప్రకటించుకున్నామన్నారు. భారత పౌరునిగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను గౌరవించాలన్నారు. అనంతరం పిల్లలచేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల తో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియాలో వచ్చే ఏ వీడియోల పట్ల అసభ్యకర మాటలు మాట్లాడకూడదు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** సోషల్ మీడియాలో వచ్చే వీడియోల పట్ల అసభ్యకర మాటలు మాట్లాడకూడదని కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర మౌళి తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన "సామాజిక మాధ్యమం దుర్వినియోగం, సైబర్ బెదిరింపులతో ఆర్థిక నేరాలు – విద్యార్థులపై ప్రభావం "అనే అంశం పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రిన్సిపాల్ డా.బి. చంద్రమౌళి మాట్లాడుతూ




సోషల్ మీడియాలో వచ్చే ఏ వీడియోల పట్ల అసభ్యకర మాటలు మాట్లాడకూడదని, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందేకొలదీ ప్రమాదం కూడా అంతే వుంటుందని, మన ఫోన్ కు వచ్చే అనుమానాస్పద లింకు లను తెరవకూడదని వివరించారు. ఒకవేళ లింకులను తెరిస్తే బ్యాంకు అకౌంట్ లో వుండే డబ్బులు మొత్తం మాయమవుతాయని తెలిపారు. అతిధి విచ్చేసిన పుత్తూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేంద్ర నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో మెలగాలని, అందరి పట్ల గౌరవ భావం కలిగి వుండాలని, సత్ప్రవర్తనతో మెలగాలని చెప్పారు. అమ్మాయిలను దూషించడం, ఆసిడ్ దాడి వంటి పనులు చేయకూడదని వివరించారు. దీనికి జైలు శిక్ష అనుభవించ వలసి వుంటుందని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో మన ఫోటోలు అప్ లోడ్ చేయకూడదని, వాటిని మార్ఫింగ్ చేసి బెదిరించి, భయపెట్టి డబ్బులు గుంజుతారని ప్రత్యేకంగా వచ్చిన సైబర్ సెక్యూరిటీ టీము వీడియోల ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ హరిత మాట్లాడుతూ ఫైల్ ల పట్ల అప్రమత్తంగా వుండాలని, వాటిని తెరిస్తే డబ్బులు పోతాయని, అప్రమత్తంగా వుండాలని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సైబర్ సెక్యూరిటీ టీము విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను విజయవంతం చేయండి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:**

రామచంద్రాపురం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయ వేలు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 7 వ తారీఖున నిర్వహించ నున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి పై చర్చించాలని తెలిపారు. విద్యార్థులు ఇంటివద్ద సెల్ ఫోన్, ట్యాబ్ వంటి గ్యాడ్జెట్స్ వినియోగాన్ని తగ్గించేలా చూడాలని తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు రంగోలి, రస్సీ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# విఆర్‌సి కృష్ణయ్యను తొలగించండి

**- వివిధ విద్యార్థి సంఘాల నేతలు రిజిస్టర్ కు వినతి**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత ఐదు సంవత్సరాలుగా లా కోర్సు డైరెక్టర్గా ఉన్న రిటైర్డ్ ప్రొఫెసర్ వి ఆర్ సి కృష్ణయ్యను విధులు నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ, ఎన్ ఎస్ యు ఐ, జి ఎన్ ఎస్, ఎన్ ఎల్ ఎస్ ఏ విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎస్ వి



యు రిజిస్టర్ ఆచార్య మాదాల భూపతి నాయుడుకు వినతి అందజేసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ నాయకులు అశోక్, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున, నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుందర్ రాజు, గిరిజన నవ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు పాలిత్య శివశంకర్ నాయక్ మాట్లాడుతూ శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత ప్రభుత్వం హాయంలో రిటైర్డ్ ప్రొఫెసర్ కృష్ణయ్యను లాకోర్సు డైరెక్టర్ నియమించారన్నారు. అప్పటినుంచి ఆయన ఐదు సంవత్సరాలుగా ఆ పదవిలో కొనసాగుతున్నారని, అయితే ఈయనపై అనేక ఆరోపణలు వస్తున్నాయని వివరించారు. రిటైర్డ్ అయిన వారిని యూనివర్సిటీలో ఎటువంటి నియామకాలు చేపట్టకూడదని రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. కానీ జీవోను పక్కనపెట్టి ప్రొఫెసర్ కృష్ణయ్య ని అదే పదవిలో కొనసాగించడం విశ్వవిద్యాలయానికి కీరని నష్టం వాటిల్లుతుందన్నారు. కాబట్టి వెంటనే ఆయనను కొనసాగుతున్న పదవులు నుంచి తొలగించి ఆ పదవికి అర్హులైన వారిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**ఆడపిల్లలు మంచిగా చదువుకోవాలి**
**- జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేట గర్ల్స్ హైస్కూల్. జూనియర్ కాలేజ్ లో బాల్య వివాహాలు నిర్మూలన చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ న్యాయవాదులు పట్టణ పోలీస్ అధికారులు.పారా లీగల్ వాలంటరీ. కోర్టు సిబ్బంది. కాలేజ్ ప్రిన్సిపల్. అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మీరు ఈ వయసులో ఏకాగ్రతతో మంచి చదువులు చదువుకోవాలని. ముఖ్యంగా ఫోన్లుకు అలవాటు పడకూడదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో బాల్య వివాహాలు కట్టడికి చట్టం మరింత కఠిన చర్యలు చేపట్టింది. గతంలో పోలిస్తే రాష్ట్రంలో అనేక అవగాహన కార్యక్రమాలు వల్ల బాల్య వివాహాలు తగ్గుముఖం పట్టిందని. ముఖ్యంగా వివాహమునకు 18 ఏళ్లు. అమ్మాయికి 21 సంవత్సరం అబ్బాయికి ఉండాలని తెలిపారు. దీనికన్నా తక్కువ ఉంటే అమ్మాయి లేక ఆరోగ్యం




దెబ్బతింటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని తెలిపారు. అనంతరం మహిళా విద్యార్థులు చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయపరమైన సమస్యలుంటే 15100 సంప్రదించాలని తెలిపారు.

# ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి

**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరు నియోజకవర్గంలోని గంగవరం మండలంలో గల మదర్ థెరిస్సా విద్యా సంస్థలలో విద్యార్థినీ విద్యార్థులకు జరిగిన లిప్లేస్ మెంట్‌లి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పలమనేరు గౌరవ శాసన



సభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు సింగిల్ విండో విధానంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, విధానాలపై ఆయన క్షుణ్ణంగా తెలియజేశారు. భవిష్యత్ లో పలమనేరు ప్రాంతంలో విరివిగా పరిశ్రమలు వచ్చేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని, విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకొని వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు, కళాశాల చైర్మన్ సునీల్ కుమార్, అకడమిక్ అడ్వైజర్ రాజేంద్ర రెడ్డిలతోపాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, టీడీపీ నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి,వెంకటరమణ రెడ్డి, శీనా,గిరిధర్ గోపాల్, రాము, రవి, జయసింహా తదితరులుపాల్గొన్నారు.

# సాధారణ కాన్పులు చేపట్టాలి

**పలమనేరు మేజర్ న్యూస్ :** యూపీఎస్సీ కాకా తోపు నందు మెడికల్ ఆఫీసర్ నిరంజన్ కుమార్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడి టీచర్లు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలకు కన్వర్జేషన్ మీటింగు నిర్వహించడం జరిగినది. ముఖ్యంగా సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించి సాధారణ కాన్పులు జరుగునట్లు క్షేత్రస్థాయిలో మొదటి నుండి డాక్టర్ చెకప్స్ తప్పనిసరిగా తీసుకొని పౌష్టికాహారాన్ని




అంగన్వాడీ సెంటర్ నందు ఇచ్చు అనుబంధ ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలని అలాగే డాక్టర్లు ఇచ్చు సూచనలు సలహాలను తీసుకుని సాధారణ కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేసుకోవాలని ఈ విధంగా క్షేత్రస్థాయిలో గర్భవతులకు మొదటి నుండి చైతన్యపరచాలని తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ నాజమా మాట్లాడుతూ... బాల్య వివాహాలను అరికట్టాలని అటువంటి వివాహాలు జరిగినచో ఆడపిల్లలకు గర్భధారణ సమయంలో కష్టమవుతుందని అలాగే వారు శారీరకంగా మానసికంగా ఎదిగి ఉండరని తెలిపారు. అనంతరం సబ్ యూనిట్ అధికారి జయశంకర్ మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ఇంటి చుట్టూ మంచినీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఇంటి చుట్టుపక్కల పనికిరాని టైర్లు కొబ్బరి చిప్పలు మొదలైన లేకుండా జాగ్రత్త వహించి ఇంటి లోపల బయట నీటి నిల్వలు లేకుండా చూచుకొని దోమ పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని చిన్నపిల్లలకు కప్పిన దుస్తులను ధరింపచేయాలని 6గంటల పైన ఇంటి తలుపులు, కిటికీలను మూసివేయాలని ఆ విధంగా ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు.



# కోదండరామిరెడ్డి మృతి వైయస్సార్ పార్టీకి తీరని లోటు

**- ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం**

**ఏర్పేడు మేజర్‌న్యూస్ :** ఏర్పేడు మండలం పాత వీరాపురం మాజీ ఎంపీటీసీ కోదండరామిరెడ్డి మృతికి ఎమ్మెల్సీ రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీగా కోదండరామిరెడ్డి అందించిన సేవలను గురించి ఆయన కొనియాడారు. కోదండరామిరెడ్డి మృతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. సంతాప కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చెంబేటి మునిరత్నం. రెడ్డి. గ్రామస్తులు పాల్గొన్నారు.

# మీడియా సమావేశానికి జడ్పీ చైర్మన్‌కు ఆహ్వానం

**పలమనేరు మేజర్ న్యూస్ :** డిసెంబర్ ఒకటవ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు మీడియా ఫెడరేషన్ సమావేశానికి చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులను బుధవారం ఉదయం జిల్లా మీడియా కన్వీనర్ ఏరు గుత్తి బాలాజీ, మాజీ ఉదయం విలేకరి సోమశేఖర్ నాయుడు, ఎల్ సుబ్రహ్మణ్యం, వెంకీ, అలియాస్ వెంకటేష్, గంగవరం ఆంధ్రప్రభ విలేకరి మోహన్ తదితరులు వెళ్లి ఆయనకు ఆహ్వాన పత్రిక అందించి మీడియా ఫెడరేషన్ సమావేశానికి రావాలనిఆహ్వానించారు.



# కాణిపాకం ఆలయంలో అయ్యప్ప భక్తులు రద్దీ

**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో బుధవారం వేకుజమానుంచే అయ్యప్ప స్వామి భక్తులు క్యూలైన్లలో స్వామివారి దర్శనం కోసం బారులు తీరినారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండాఆలయ ఈవో పట్టేం గురుప్రసాద్ ముందు జాగ్రత్త చేయగా తగు చర్యలు తీసుకున్నారు. శ్రీ స్వామివారి ఆలయమునకు పోటెత్తుతున్న అయ్యప్పస్వాముల భక్తుల తాకిడి, శబరిమలై తలపిస్తున్న కాణిపాకం,కార్తీక మాసం కావడంతో శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులు వారు ముందుగా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శనం చేసుకుకొని తరువాత శబరమలై కి వెళ్లడం అనువాయితిగా మారింది. అందులో భాగంగా నే ఆలయ పార్కింగ్ ప్రదేశాలు దేవస్థానం పరిసరాల్లో అయ్యప్ప భక్తులతో సందడి వాతావరణం, ఉదయం నుంచి రోడ్లలో బారులు తీరుతున్న భక్తులు, దేవస్థానం వారు అయ్యప్ప భక్తులకు పార్కింగ్ ప్రదేశాల్లో స్నానలు తగిన సౌకర్యాలను ఆలయ అధికార్లు ఏర్పాటు చేశారు.



# నెలవల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సంచి కృష్ణయ్య

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి,మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు నాయుడుపేట లోని వారి నివాసం వద్ద నియోజకవర్గంలో వివిధ హెూదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యంను శాలువాతో సత్కరించి వారి చేత కేక్ కట్ చేపించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సిద్దలయ్య నాయుడు, పాలచురు నరేంద్ర యాదవ్, మురళి నాయుడు,ఐ టీడీపీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.